మహీంద్రా అండ్ మహీంద్రాలో రూ.1,15,932 బోనస్

నవతెలంగాణ-జహీరాబాద్



మహీంద్రా పరిశ్రమలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ యేడు కూడా అత్యధికంగా బోనస్ సాధించినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ సమక్షంలో పరిశ్రమలో సోమవారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఈ బోనస్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉండటంతో ఈ రకంగా కార్మికుల సమస్యల పరి ష్కారానికి సీఐటీయూ కృషి చేస్తున్నదన్నారు. సీఐటీయూతోనే అనేక సౌకర్యాలు సాధ్యమన్నారు. పరిశ్ర మలో పర్మనెంట్ కార్మికులకు ఈ యేడు బోనస్ రూ.78,553 నుండి రూ.1,15,932 వస్తుందన్నారు. గతేడాది కంటే ఈసారి అధికంగా బోనస్ వచ్చిందన్నారు. దాంతో యూనియన్ నాయకులు, కార్మికులు యూనియన్ ఆఫీస్ ముందు సంతోషం వ్యక్తం చేస్తూ అధ్యక్షులు చుక్కరాములకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు సూరి, నరేష్, రాజు, మసి, విజయ్, సాజిద్, మహేష్, సతీష్, మసి, శ్రీధర్, తదితరులున్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 22 అక్టోబర్ 2024 | www.navatelangana.com

సింగూరుకు భారీగా వరద నీరు..

నవతెలంగాణ-పుల్కల్



కర్నాటక, మహారాష్ట్ర నుంచి భారీఎత్తున వరద నీరు సింగూరుకు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 12 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దాంతో ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో సోమవారం రెండు గేట్లను రెండు మీటర్ల పైకి ఎత్తి దిగివకు నీటిని వదిలారు. కాబట్టి దిగువన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు. ముఖ్యంగా మంజీరా పరిహార ప్రాంతాల ప్రజలు, రైతులు, మత్స్యకారులు, గొల్ల కాపరులు మంజీర తీరం వైపు వెళ్ళవద్దన్నారు. నీటి ప్రవా హం ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని జాగ్రత్తగా సూచించారు.

యువకుడి దారుణ హత్య



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీకి చెందిన మ్యాతరి అనిల్(32)ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. సీఐ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఉదయం ఎనిమిది గంటల సమయంలో హత్య జరిగిందన్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తోఎంక్వయిరీ చేస్తున్నామన్నారు. హత్య చేసిన వాళ్ళు, అదేవిధంగా హత్యకు గల కారణాలను త్వరలో తెలియజేస్తామన్నారు. కాగా పాత గొడవల వల్లే హత్య జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

జాతీయ రహదారి పక్కన థార్ జీప్ బోల్తా



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ గ్రామశివారులోని లక్ష్మీ రెస్టారెంట్ దగ్గర సంగారెడ్డి నుండి జోగిపేట వైపు వెళుతున్న టీజీ 15 5554 నెంబర్ గల థార్‌జీప్ అదుపుతప్పి బోల్తా పడి కల్వర్ట్‌ను ఢీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. వ్యాపార నిమిత్తం సంగారెడ్డి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అతడు తెలిపాడు. అక్కడే ఉన్న స్థానికులు అతడిని వాహనంలో నుండి బయటకు తీశారు.

జంగంపేట, జిన్నారం రైతులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-జిన్నారం



పారిశ్రామిక అవసరాల పేరుతో జంగంపేట, జిన్నారం గ్రామ రైతుల నుంచి రెండేండ్ల క్రితం భూములు తీసుకున్నప్పటికీ.. నేటికీ వారికి ప్లాట్లు గానీ భూములు గానీ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉన్నదని వెంటనే వారికి న్యాయం చేయాలంటూ బాధిత రైతులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బైటాయించారు. రైతులకు సంబంధించిన భూములను పారిశ్రామిక అవసరాల నెపంతో తీసుకున్న హెచ్ఎండీఏ.. రెండేళ్లు గడుస్తున్నా 600 గజాల ప్లాటు కానీ లేదా రైతులు ఇచ్చిన భూములను కానీ తిరిగి ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. అనంతరం న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామంటూ తహసీల్దార్ బిక్షపతికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, గుమ్మడిదల చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-సంగారెడ్డి

స్టార్ స్పోర్ట్స్ వారు నిర్వహించిన కెబిడి జూనియర్స్ కబడ్డీ పోటీల్లో నారాయణ సంగారెడ్డి బ్రాంచ్ విద్యార్థులు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మణ్, జడ్ సిఓ కనకరాజు ఏడి అశోక్ రాజ్ పిఈటి సురేష్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీఎం గోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మణ్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడల ప్రాధాన్యతను తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-జోగిపేట



పాఠశాల క్రీడా సమైఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 19న జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ ఎంపిక పోటీల్లో జోగిపేటకు చెందిన డాక్టర్ శ్రీకాంత్ కుమార్తె క్రిష్ణవేణి, ఉన్నత పాఠశాలకు చెందిన అల్లాదుర్గం స్రగ్వి ముదిరాజ్ ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎంఎస్ క్రికెట్ అకాడమీలో ఎస్జీఫ్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. అండర్-17 బాలికల విభాగంలో వారు ఎంపికయ్యారు. స్రగ్వి గత కొంతకాలంగా జోగిపేటలోని క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారు. పలుసార్లు వివిధ పోటీల్లో బౌలింగ్‌లో మంచి ప్రావీణ్యతను సంపాదించి గుర్తింపు పొందారు. జోగిపే టకు చెందిన స్రగ్వి ఎంపికపట్ల పట్టణ క్రికెట్ అసోసియేషన్ కోచ్‌తో పాటు పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నట్టు వారు తెలిపారు.

నూజివీడు వారి 'అర్మిత'తో అధిక దిగుబడులు



నవతెలంగాణ-తొగుట

అధిక సాంద్రత పత్తి సాగులో నూజివీడు వారి అర్మిత ఎన్సీఎస్-2778తో అధిక దిగుబడులు సాధించొ చ్చని ఆ కంపెనీ ఎస్ఆర్ఎం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఓ రైతు సాగు చేసిన అర్మిత-2778 రకం పత్తి పంట గురించి సోమవారం క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్రెడ్డి మాట్లాడుతూ.. నూజివీడు సీడ్స్ రైతులకు 50 ఏండ్లుగా సేవలు అందిస్తున్నదన్నారు. వ్యవసాయి రంగంలో ఆధునిక పద్ధతులను అవలంభిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. కాగా అధిక సాంద్రత పత్తి సాగులో ఎకరానికి 5 ప్యాకెట్లను 90x15 సెంటిమీటరు చొప్పున విత్తుకోవాలన్నారు. తద్వారా ఎకరానికి 29,600 మొక్కలు వస్తాయన్నారు. నాటిన 45, 60, 75 రోజులకు మొఫిక్వట్ క్లోరైడ్ (ఛమత్కార్) మందును పిచికారీ చేయాలన్నారు. దాంతో కాయలు దగ్గర దగ్గర వస్తాయన్నారు. అదేవిధంగా యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఎకరానికి 17 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు.కార్యక్రమంలో సుమారు 60 మంది రైతులు పాల్గొని.. నూతన పద్ధతులు అందిస్తున్న నూజివీడు సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి

నవతెలంగాణ-రాయపోల్



చెరువులో వ్యవసాయ బోరు మోటర్‌ను తీయబోయి ప్రమాదవశాత్తు నీట మునిగి రైతు మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులకు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాఘవుల చంద్రం (50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వానాకాలం వరి పంటకు తన బోరు ద్వారా నీళ్ల సరిపోకపోవడంతో పక్కనే ఉన్న చెరువులో నుంచి బోరు మోటర్ ద్వారా వరిపంట పొలానికి సాగునీరు పెట్టుకుంటున్నాడు. పంట పూర్తయి కోతదశకు చేరుకోవడంతో నీళ్ల నిలిపివేద్దామని చెరువులో ఉన్న బోరు మోటర్‌ని తీయడానికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడికి భార్య నిర్మల ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు.



(ఫైల్)

సింగూరు జలాలు జిల్లా ప్రజల హక్కు



- ఈ ప్రాంతానికి సాగు, తాగునీరివ్వాలి
- పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలి
- సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ
- జిల్లా మహాసభల్లో పలు అంశాలపై తీర్మానాలు
- విలేకర్ల సమావేశంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు అని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. జిల్లాల తాగు, సాగునీటి ప్రాజెక్టుల్ని నిర్మించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. జహీరాబాద్‌లో ఈ నెల 19-20 తేదీల్లో జరిగిన పార్టీ జిల్లా మహాసభల్లో పలు అంశాలను చర్చించి తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సోమవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, సింగూరు జలాలు, భూనిర్వాసితులు, ఇళ్ల లేని పేదలు, పొల్యూషన్ వంటి అంశాలపై 18 రకాల తీర్మానాలు చేసినట్లు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన జిల్లా మహాసభలు జయప్రదంగా జరిగాయన్నారు. సింగూరు జలాలను ఈ ప్రాంత ప్రజల తాగు, సాగునీటి అవసరాలకు వినియోగించేందుకు కావాల్సిన ప్రాజెక్టుల్ని నిర్మించలేదన్నారు. ఇప్పటికీ నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, అందోల్ ప్రాంతంలో సాగునీటి వనరుల్లేకపోవడంతో వేల ఎకరాల భూములు బీడుగా పడి ఉంటున్నాయన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో పరిశ్రమలు విస్తరిస్తున్నా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేవన్నారు. మరో పక్క వలస కార్మికుల్ని తీసుకొచ్చి రోజుకు 12 గంటల పాటు పనిచేయిస్తున్నారన్నారు. జిల్లాలో కాలుష్య తీవ్రత పెరుగుతోందన్నారు. పరిశ్రమల నుంచి విచ్చల విడిగా వ్యర్థాలను వదులుతున్నందున కాలుష్య ప్రభావం ప్రమాదకరంగా మారిందన్నారు. కలుషిత వ్యర్థాల వల్ల చెర్వులు, కుంటలన్నీ కలుషితమయ్యాయని పేర్కొన్నారు. ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్నా ఇప్పటికీ దళితులపై దాడులు, బహిష్కణలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల కోహీర్ మండలంలో దళిత యువకులు కులాంతర వివాహం చేసుకున్నందుకు అతని తండ్రిని కొట్టి చంపిన దుర్మార్గ పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా సగ భాగంగా ఉన్న మహిళల సమస్యలపై సీపీఎం పోరాడిందన్నారు. ట్రిబుల్ ఆర్, ఫార్మా కంపెనీలు, నిమ్జ్ పేరు చెప్పి రైతుల సాగు భూముల్ని ప్రభుత్వం లాక్కుంటుందన్నారు. రెండు పంటలు పండే భూముల్ని లాక్కొని రైతుల్ని వీధిన పడేస్తుంటే సీపీఎం నిర్వాసితుల పక్షాన కొట్లాడిందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు రావాల్సిన న్యాయమైన పరిహారాన్ని కోర్టు ద్వారా న్యాయపోరాటం చేసి రూ.25 కోట్ల పరిహారాన్ని అదనంగా ఇప్పించామన్నారు. సంగారెడ్డి వరకు మెట్రో లైను విస్తరణ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పాదయాత్ర చేసిందన్నారు. సీపీఎం పోరాటాల వల్లనే ప్రభుత్వాలు దిగొచ్చి సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మహాసభల్లో చేసిన తీర్మానాల్ని చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాలపై వత్తిడి పెంచేందుకు రాబోయే కాలంలో సమరశీలంగా ఉద్యమాలు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. జిల్లాలో 1710 పరిశ్రమలుంటే అందులో పనిచేస్తున్న 2 లక్షల మంది కార్మికులు ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోవడంలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. వలస కార్మికుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం, జి.సాయిలు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ పాల్గొన్నారు.

కొత్త ఆలోచనలతో విభిన్న మార్గాలను అనుసరించండి

ఐదు నంది అవార్డుల ప్రఖ్యాత చిత్ర దర్శకుడు నీలకంఠ

నవతెలంగాణ-పటాన్‌చెరు



నిజమైన సృజనాత్మకత లోపల నుంచి వస్తుందని, అది బోధించలేనిదని రెండు జాతీయ, ఐదు నంది అవార్డులను గెలుచుకున్న ప్రఖ్యాత చిత్ర దర్శకుడు నీలకంఠ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమనిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లో 'షూటింగ్ నీలకంఠ' పేరిట సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో తన అంతర్దృష్టిని పంచుకున్నారు. బహుముఖ ప్రజ్ఞ, వినూత్నమైన కథలు, సినిమాల్లో మార్పు లేనితనం ప్రాముఖ్యతలను వివరిస్తూ 'ఒక్కొక్కటీ మూడు లేదా నాలుగు కళా ప్రక్రియల కలయికతో నేను విభిన్న రకాల చిత్రాలను చేశాను. ప్రయోగాలు చేస్తూ ఉండండి, అది మీ మనస్సును చురుకుగా, సజీవంగా ఉంచుతుంది, మీరు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని ఉత్పత్తి చేస్తున్నారని నిర్ధారించుకోవడానికి తాజా ఆలోచనలతో విభిన్న మార్గాలను అనుసరించండి' అని ఉద్బోధించారు. సినిమాపై తన తొలి ఆసక్తిని గుర్తుచేసుకుంటూ నీలకంఠ తన ప్రయాణం 13, 14 ఏళ్ల చిన్న ప్రాయంలోనే ప్రారంభమైందన్నారు. చలన చిత్రాలను గమనించడం, వాటి సూక్ష్మ నైపుణ్యాలను మెచ్చుకోవడం, ఆ పాఠాలను అంతర్గతీకరించడం ద్వారా తనకు సినీ జ్ఞానం, ప్రేరణ వచ్చాయన్నారు. సినీ రచయితగా తన ప్రస్థానం అనుకోకుండా ఆరంభమైందని చెబుతూ యువ సృజనాత్మకులకు అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని నీలకంఠ సూచించారు. ఊహించని సవాళ్లను స్వీకరించి, తన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో పట్టుదలతో ఉండడం వల్లే తనకు జాతీయ అవార్డులు లభించాయన్నారు. అంతర్జాతీయ చలన చిత్రాలను అందరికీ చేరువ చేస్తున్న ఓటీటీ వేదికను ఆయన ప్రశంసిస్తూ, మారుతున్న చలనచిత్ర అభిరుచికి అది నిదర్శనమన్నారు. సినిమాలపై విమర్శకులు అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పులేదు కానీ, అది ఫలానా వీక్షకులను ఆకట్టుకోలేకపోయిందంటూ, వారిని ఏ, బీ, సీ కేటగిరీలు వర్గీకరించి చెప్పడం తగదంటూ అసహనం వెలిబు చ్చారు. నేపథ్య సంగీతం సన్నివేశాలను అధిగమించకుండా, సమపాళ్లలో ఉండాలని, అది చిత్రం భావోద్వేగ ప్రభావాన్ని మరింత పెంచుతుందని చెప్పారు. బలగం లాంటి కాన్సెప్ట్ బేస్డ్ సినిమాల్లో లోతు, ఔచిత్యం ఉన్నాయని ప్రశంసించారు. నీలకంఠ, ఆయన పనితీరును పరిచయం చేస్తూ నిర్వాహకులు, పరిమాణం కంటే నాణ్యతను విశ్వసించే ఒక అద్భుతమైన చిత్ర దర్శకుడిగా ఆయనను అభివర్ణించారు. షో, మిస్సమ్మతో సహా ఆయన సినిమాలు బలమైన పాత్రలు, అర్థవంతమైన కథలు, వినోదం, ఆత్మపరిశీలన మధ్య సమతుల్యతను సాధించడంలో ఆయన ప్రతిభను ప్రదర్శిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని వెంకట సుబ్బు పేటేటి సమన్వయంచేయగా, డాక్టర్ సుష్మ వందనసమర్పణతో ముగిసింది.

విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలి

మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజ్‌లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన ఓ విద్యార్థిని.. కాలేజీ హాస్టల్‌లో మృతి చెందడంపై సమగ్ర విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. దసరా సెలవుల తర్వాత గత ఆదివారం తల్లిదండ్రులు కాలేజ్ హాస్టల్‌లో ఆ యువతిని వదిలి.. తిరిగి ఇంటికి చేరుకునే సరికి పాప స్పృహ కోల్పోయిందని సిబ్బంది తెలిపారన్నారు. తల్లిదండ్రులు కాలేజీకి చేరుకునేసరికి మృతి చెందిందని చెప్పడం చూస్తే యాజమాన్యం వేధింపులతోనే విద్యార్థిని చనిపోయినట్టు కనిపిస్తోందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అవస్థలు పడుతున్నా.. విద్యాసంస్థల యాజమాన్యాలకు, ప్రభుత్వా లకు కనువిప్పు కలగడం లేదన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పేదరికంతో ఆటోకార్మికుడు అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-రాయపోల్



(ఫైల్)

జీవనోపాధి లేక పేదరికంతో కొట్టుమిట్టాడుతూ ఆటో కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పయ్యావుల యాదగిరి (37) ఆటో నడుపుకుంటూ భార్య పిల్లలను పోషిస్తుండేవాడు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆటోల్లో ప్రయాణించక పోవడంతో ఆటో కార్మికులకు ఉపాధి కరువైంది. పూర్తిస్థాయిలో ఆటో ద్వారా ఆదాయంలేక పూట గడపడం ఇబ్బందిగా ఉందని తోటి మిత్రులకు గతంలో సమాచారం ఇవ్వగా, వారు నెలకు సరిపోయే వంట సామాగ్రిని అందించారు. ఆ సరుకులు పూర్తయ్యాయి. ప్రతిరోజు మంచి నీళ్ల తాగుతూ పూట గడపడటం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యకు గురయ్యాడు. ఆదివారం తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ 108 వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో ఎక్స్ రే తీయాలని వైద్యులు సూచించారు. ఎక్స్ రే తీయడానికి ఖరీదు రూ.700 లేకపోవడం మూలంగా బస్టాండ్ లోని తుది శ్వాస విడిచాడు. బోరున విలపిస్తున్న భార్య రేణుక చూసిన తోటి ప్రయాణికులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం గ్రామస్తులు చందాలు వేసుకుని అంత్యక్రియ లను నిర్వహించారు. ఈ చిన్నారులను మానవత్వం కలిగిన స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు ఆదుకొని మానవత్వాన్ని చాటుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పాత లింగాయపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కమ్మరి లింగం చారీ (36) హైదరాబాదులో మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల దసరా పండుగ కోసం గ్రామానికి వచ్చి అప్పటి నుంచి అక్కడే ఉన్నాడు. గత కొన్ని నెలలుగా పని సరిగా లేక ఆర్థిక ఇబ్బంది కలిగింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో లింగం తరచూ అప్పులు తీర్చే విషయంలో బాధపడుతూ ఉండేవాడు. సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగులమందు తాగి వృద్ధ దంపతుల ఆత్మహత్య

- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-ఝరాసంగం



(ఫైల్)

సంగారెడ్డి జిల్లా ఝరా సంగం గ్రామానికి చెందిన బొందిలి ప్రతాప్‌సింగ్ (60), కళావతి (50) దంపతులు పొలం వద్ద పురుగుల మందు తాగి ఆదివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఆ దంపతులు కేతకి ఆలయం ఎదుట హోటల్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.కొన్నేండ్ల నుంచి హోటల్ బిజినెస్ సరిగా నడవడం లేదు. దాంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో మనస్థాపానికి గురైన వారి సొంత పొలం వద్ద పురుగుల మందు తాగారు. గమనించిన వారి కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.

పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే...

దంపతుల ఆత్మహత్య విషయం తెలియగానే.. స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు సోమవారం రోజున మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలో పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం ఆగదు

నవతెలంగాణ-జహీరాబాద్



ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదని సంఘం అధ్యక్షులు విట్టల్ గౌడ్ అన్నారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆయన మాట్లాడుతూ.. పాత పద్ధతి ప్రకారం కొత్త పాలసీలు తీసుకోవాలన్నారు. ఏజెంట్లకు సంబంధించిన కమిషన్‌ను 7 శాతం తగ్గించడం హేయమైన చర్య అన్నారు. పాలసీ రద్దు అయితే ఇచ్చిన కమిషన్ ఏజెంట్ నుంచి రికవరీ చేయాలనుకోవడం.. ఎల్ఐసి సంస్థను కనుమరుగు చేసే కుట్రలో భాగమన్నారు. ప్రీమియం రేటు కూడా యావరేజ్ 10000 లక్ష పాలసీకి ప్రీమియం 400నుండి 500 వరకు పెంచారు కానీ బోనస్ మాత్రం అంతే ఉందన్నారు. పాలసీదారుని వయస్సు 55 వరకు పాత పాలసీల్లో ఉండే కానీ ఇప్పుడు 50 ఏండ్లలోపు ఉన్న వాళ్ళకి మాత్రమే విక్రయించాలని కండిషన్ పెట్టారన్నారు. వచ్చిన రూల్స్ అన్ని ఏజెంట్లకు, కస్టమర్లకు ఇబ్బంది పరిచే విధంగా ఉన్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా 14వ తారీకు నుంచి 28 వరకు కంటిన్యూగా ధర్నా కొనసాగుతుందన్నారు. ఎల్ఐసి ఏజెంట్ సమైక్య ఆల్ ఇండియా పిలుపుమేరకు ఎల్ఐసి ఆఫీసు ఆల్ ఇండియాలో మొత్తం ధర్నా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ సంఘం నాయకులు ఆర్ సుభాష్, చంద్రారెడ్డి, నయీమ్, విటల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన ట్రైనీ ఐఎఎస్ అధికారులు



నవతెలంగాణ-నర్సాపూర్

పర్యటన కోసం వచ్చిన ట్రైనీ ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులకు గ్రామస్తులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని అవంచ గ్రామస్తులు, అధికారులు, మహిళలు, విద్యార్థులు మంగళ హారతులు, బతుకమ్మ ఆటపాటలతో స్వాగతం పలికారు. మూడు రోజులపాటు గ్రామస్థాయిలో అమలు జరిగే ప్రభుత్వ పథకాలు, ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులు, ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై అవగాహన పెంపొందించుకోవడం కోసం వచ్చారు. అందులో భాగంగా మొదటి రోజు మండల, గ్రామస్థాయి అధికారులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మధులత మాట్లాడుతూ ట్రైనీ ఐఎఫ్ఎస్ ఐపీఎస్ చెందిన సోను, ఫార్మర్, ఐఆర్ఎస్, అరుణ్ కుమార్ సింగ్,, ఐపీఎస్ బోసలే అక్షయ్, దినకర్, ఐఎఫ్ ఓఎస్ మనీష్, కన్సల్ ఐఎఫ్ఎస్ కే యం ప్రియాంక, ఐపీఎస్ బృందం వచ్చారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వైద్యం శ్రీనివాస్, ఏపీవో అంజిరెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, ఉపాధి హామీ ఐకెపి సంబంధిత అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్ గ్రామంలో ట్రైనీ కలెక్టర్లు, ఐపీఎస్‌లు, ఇతర సీవిల్ సర్వీసెస్ అధికారులు సోమవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రి ఆధ్వర్యంలో ట్రైని సీవిల్ సర్వీసెస్ అధికారులకు వివిధ శాఖల సంబంధిత అధికారులు మండల పరిధిలోని శాఖల పనితీరు వివరాలను తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖల పనితీరును మూడు రోజులపాటు కపూర్ గ్రామంలోనే ఉండి పర్యవేక్షించనున్నారు. ఫౌండేషన్ కోర్సులో భాగంగా గ్రామానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మండలంలోని మల్కాపూర్ గ్రామానికి వచ్చినట్లు గ్రూప్ లీడర్ సాహిత్య విలేకరులకు తెలిపారు. ట్రైనీ ఐఎఎస్, ఐపీఎస్‌ల బృందంలో మొత్తం ఐదుగురు సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్, ఎంఈఓ పర్వతి సత్యనారాయణ,స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్, తాజా మాజీ ఉపసర్పంచి ఆంజనేయులు గౌడ్, పంచాయతి కార్యదర్శి అరుణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో సంతోష్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యం, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రాల నెపంతో దాడి చేసిన 13 మంది బైండోవర్

నవతెలంగాణ-తూప్రాన్



మండలం కిష్టాపూర్ గ్రామంలో మంత్రాల నెపంతో భూమొల్ల స్వామితో పాటు అతని కుటుంబంపై దాడి చేసిన అదే కులానికి చెందిన 13 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ శివానంద్ తెలిపారు. కొక్కొండ సత్తమ్మ, కొక్కొండ లక్ష్మణ్, కొక్కొండ రాములు, కొక్కొండ బాబు, కొక్కొండగుకొండి, కొక్కొండ యాదగిరి, కొక్కొండ సాయి కొక్కొండ నాగమణి,కొక్కొండ పుష్ప, కొక్కొండ రాము,కొక్కొండ అనసూయ , కె.చరణ్, చిన్నబాగని శంకర్‌లను సోమవారం తహసిల్దార్ విజయలక్ష్మి ఎదుట బైండోవర్ చేశారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి
బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు లంటు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్‌గారి వేణుగోపాల్‌లు మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ కి సంబంధించి 2023 -2024 సంవత్సరం, ఈ సంవత్సరం 2024-2025 సంవత్సరం నిధులు రాకపోవడంతో విద్యార్థులు, విద్యాసంస్థలు ఇబ్బందులకి గురివుతున్నాయన్నారు. రూ.4.90కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భగత్, ఎర్రగొల్లా శేఖర్, రామ్, సుభాష్ తదితరులు వున్నారు.

రూ.1,25,000 ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్
రంజోల్ గ్రామానికి చెందిన మారుతి అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేదని.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అదించాలని స్థానిక నాయకులు సత్యం ముదిరాజ్, బక్కప్ప స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావుకు విజ్ఞప్తి చేశారు. దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,25,000 ఎల్‌ఓసి మంజూరు చేయించి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి మంజూరు పత్రాన్ని సోమవారం అందజేశారు.

పటాన్‌చెరువు ప్రభుత్వ ఐటిఐలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

నవతెలంగాణ-సంగారెడ్డి
ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పటాన్‌చెరు ప్రభుత్వ ఐటిఐలో వాక్‌ఇన్ అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ జారిచేసినట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ యస్. నివాస్‌రావు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 18 నుంచి 30వ తేదీ మధ్యాహ్నం 1:1.00 గంటల వరకు అప్లై చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఆసక్తి గల వారు వారి ఒరిజినల్ సరిటిఫికేట్లు ఎస్ఎస్‌సీ మెమో, టి.సి, ఆధార్, ఓ ఫోటో ఆన్లైన్‌లో స్కాన్‌చేసి అప్‌లోడ్‌చేయాలన్నారు. http://iti.telangana.gov.in అనే వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకొవాలన్నారు. వాక్‌ఇన్ అడ్మిషన్ రిపోర్టింగ్ కోసం ఈ నెల 21 నుంచి 30వ తేదీ మధ్యాహ్నం 03.00 గంటల లోపు పటాన్‌చెరులోని ప్రభుత్వ ఐటిఐకి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఫిషరీస్ డిపార్మెంట్ నరసింహరావు



నవతెలంగాణ-సంగారెడ్డి
స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ని ఫిషరీస్ డిపార్మెంట్ నరసింహరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. కాగా మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని చెరువులు, కుంటల్లో చేప పిల్లల పంపిణీ గురించి చర్చించారు.

హనుమాన్ ఆలయాని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-రాయికోడ్
మండల కేంద్రమైన రాయికోడ్‌లో నూతనంగా ప్రారంభించిన హనుమాన్ ఆలయాన్ని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. గ్రామాలలో ప్రజలు పండగ సందర్భంగా కలసిమెలసి సంబురాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ సంగమేశ్వర, వరం వైస్ ప్రసిడెంట్ తుకారం, నాయకులు అంజి, లక్మన్, నాగరాజు, పాండురంగారెడ్డి, అబేద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి



నవతెలంగాణ-గుమ్మడిదల
ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె మాట్లాడుతూ.. మండల ప్రజల రెవెన్యూ సమస్యలతోపాటు గ్రామాల్లో ఏ సమస్య ఉన్నప్పటికీ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే.. వాటినీ సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసు యకుంటున్నామన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలనతో అభివృద్ధి కొరవడిందని అలాంటి సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తాత్కాలికంగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖరరావు, ఆర్ఐలు శ్రీనివాస్ రెడ్డి, సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మ పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం
బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని జ్యోతినగర్‌లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన మహిళలు పున్నమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో సోమవారం నిర్వహించిన గౌరమ్మ పూజలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచార సంప్రదాయాలను పాటించడం గొప్ప విషయమన్నారు. అనంతరం కాలనీ మహిళలు కౌన్సిలర్ చంద్రారెడ్డిని, స్థానిక నాయకులు పి.కరుణాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శేఖర్, రవితేజ, ముత్యాలు, విజయ, రాజేశ్వరి, తేజమ్మ, ఇందిర, అమ్ములు, తులసమ్మ, పద్మ, శ్రీలత, కవిత, ఇందు, కుమారి, వజ్రం, జ్యోతి, అనురాధ, నాగలక్ష్మి వాసు, జైరాం, సాయి, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-వట్‌పల్లి
ప్రభుత్వ భూమిలో నుంచి రాత్రి పగలు తేడాలేకుండా చేపడుతున్న మొరం తవ్వకాలను రెవెన్యూ అధికారులు అడ్డుకొని నిలుపుదల చేశారు. 'ఓ కాంట్రాక్టర్ రెండ్రోజుల క్రితమే అదే శివారులో నుంచి ఫారెస్ట్ 85 సర్వే నెంబర్లో మొరం తవ్వకాలు చేపట్టగా.. అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులపై ఆ కాంట్రాక్టర్ దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగాడు. దాంతో అక్కడి నుంచి వెళ్లిపోయిన అధికారులు.. సోమవారం రోజున అదే కాంట్రాక్టర్‌కు చెందిన అక్రమ మొరం తవ్వకాలపై పెద్ద సంఖ్యలో అధికారులతో కలిసి దాడులు జరిపి మొరం తవ్వకాలను అడ్డుకున్నట్టు' అధికారుల నుంచి తెలిసింది.అనుమతులు లేకుండా మొరం తవ్వితే ఎంతటి వారైనా ఊరుకునేది లేదని.. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాని డిప్యూటీ తాసిల్దార్ షంబిరెడ్డి హెచ్చరించారు.

మూలమలుపుల వద్ద గల పిచ్చి మొక్కల తొలగింపు



నవతెలంగాణ-రాయికోడ్
రోడ్డుపై మూలమలుపుల్లో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను జేసీబి సహాయంతో స్థానిక ఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. మండల కేంద్రమైన రాయికోడ్ నుంచి చిమ్నాపూర్ చౌరస్తా వరకు మొక్కలు ఎత్తుగా పెరగడంతో వాహనదారులకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకొని వాటిని తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు మూలమలుపుల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



బాలక్రిష్ణ



వెంకయ్య

నవతెలంగాణ-కొండాపూర్
టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీని జిల్లా కార్యదర్శి బి.సాయితేజ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బాలక్రిష్ణ, జనరల్ సెక్రటరీగా వెంకయ్య, సహ అధ్యక్షులుగా జ్యోతి, శశికాంత్, కోశాధికారిగా విజయ్ కుమార్, ఆడిటు కమిటి కన్వినర్‌గా సాయన్న, కార్యదర్శులుగా సంజీయ్య, బాలయ్య, పూలమ్మ, రంజిత్, ఉమాదేవి,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా కార్యదర్శి బి.సాయితేజ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న 4 డీఏలను వేంటనే విడుదల చేసి 40శాతం ఫిట్‌మెంటుతో పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదే విదంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రాములు ఎన్నికల పరిశీలకునిగా వ్యవహరించారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- కలెక్టర్ క్రాంతి వల్లూరి, ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి
విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి.. అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నామన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయమన్నారు.అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్ అమరుల కుటుంబసభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమరవీరుల కుటుం బాలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. 21 అక్టోబర్ 1959 వ సంవత్సరంలో సీఆర్పియఫ్ ఎస్ఐ కరమ్‌సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారిపై దొంగదాడి చేసి 10 మందిని హత మార్చిందన్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నమన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు వివిధ సంఘటనలలో నక్సల్స్ మరియు సంఘవిద్రోహ శక్తుల దుశ్చర్యలకు బలి అయ్యారన్నారు. ఇందులో సిర్గాపూర్ పోలీ స్‌స్టేషన్‌కు చెందిన జంగయ్య, సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎల్లయ్య, జిన్నారం పోలీస్‌స్టేషన్‌కు చెందిన సత్య నారాయణ, కంగ్టి పోలీస్ స్టేషన్‌కు చెందిన సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించి వీరమరణం పొందారన్నారు. వారందరికీ స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్యగౌడ్, జహీరాబాద్ డీఎస్పీ రామ్ మోహన్ రెడ్డి, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటొరెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్‌స్పెక్టర్స్, ఆర్ఐలు రామరావ్, రాజశేఖర్, పరేడ్ కమాండర్ డానియెల్, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మొగ్దుంపల్లిని సందర్శించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-మునిపల్లి
మండలంలోని మొగ్దుంపల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ హరినందన్ రావు సోమవారం సందర్శించారు. 'మొగ్దుంపల్లిలో తాగునీటి ఎద్దడి' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి ఆయన వెంటనే స్పందించారు. గ్రామంలోని నీటి సరఫరా ట్యాంకులు, గ్రామంలోని నల్లాలను పరిశీలించారు. నీటి ఎద్దడికి కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించి త్వరలోనే అందరికీ సరిపడా నీటిని సరఫరా చేస్తామన్నారు. అవసరమైతే ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ మినహా ఎలాంటి నీటి వసతి లేకపోవడంతో సమస్య వచ్చిందని.. మరో ప్రత్యామ్నాయ మార్గం కోసం కూడా అన్వేషిస్తున్నామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నర్సిములు, నాయకులు చెల్మడ వీరన్న పటేల్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- సంజీవ్‌రావుపేట ఘటన పునరావృతం కావొద్దు అధికారులకు సూచనలు



నవతెలంగాణ-సంగారెడ్డి
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ క్రాంతి వల్లూరుతో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, ఆర్‌డీఓ రాజులకు వివరించారు. కాగా ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

మండల ప్రత్యేక అధికారులతో సమావేశం:
ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు మంచి తాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, జిల్లా పరిధిలోని గ్రామాలకు ప్రత్యేక అధికారుల పర్యటన నివేదికలు ప్రతి నెల సమ ర్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ పర్యటనలు ముందుగా ప్లాన్ చేసి ప్రతి గ్రామాన్ని కవర్ చేయాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలన్నారు. శానిటేషన్ మరియు త్రాగునీటి సమస్యలను ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల, గ్రామపంచాయతీ సిబ్బందిని సక్రమంగా విధులు నిర్వహించడానికి ప్రేరేపించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నారాయణ్‌ఖేడ్ మండలంలోని సంజీవ్‌రావుపేట గ్రామంలో కలుషిత నీటి వల్ల చోటు చేసుకున్న ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో జిల్లా ప్రతిష్టత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ప్రతిభ చూపేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

'మా ప్లాట్లు మాకు కావాలి'

కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ డిమాండ్
పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నవతెలంగాణ-రామచంద్రాపురం
కష్టపడి కొనుక్కున్న తమ ప్లాట్లు తమకే కావాలని లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరులో లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు తమ ప్లాట్లను చూసుకునేందుకు స్థలం వద్దకు సోమవారం చేరుకున్నారు. అదే సమయంలో అక్కడ వేరేవాళ్లు తమ స్థలంలో ఉండడంతో వారితో వాగ్వివాదం చోటు చేసు కుంది. ఇరు వర్గాలు గొడవకు దిగడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. తమ ప్లాట్ల స్థలంలోకి ఇతరులు ఏ విధంగా వచ్చి ఉంటారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు పోలీసులను కోరారు. అనంతరం లిఖిత పూర్వకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స అసోసియేషన్ సభ్యులు మూర్తి, రామ్మోహన్ రావు, యునస్ మాట్లాడుతూ కొల్లూర్‌లోని సర్వే నంబర్లు 172, 173, 174, 175, 177, 179, 180, 181, 182, 183, 184, 185, 186, 187, 188, 189, 190లలో మొత్తం 1200 ప్లాట్లు 1984లో కొనుగోలు చేశామన్నారు. అనంతరం కొంతమంది తయారు చేసుకున్న ఫోర్జరీ డాక్యుమెంట్లతో తమ ప్లాట్లు వారివని భయాందోళనకు గురి చేస్తూ అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఏసిపి, ఇన్‌స్పెక్టర్లను కోరారు.

'క్యాన్సర్ అవగాహన వారోత్సవాలు' జయప్రదం చేయాలి

- లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రవీందర్‌గౌడ్
- లయన్స్‌క్లబ్ ట్రస్టు ఏర్పాటుకు తీర్మానం



నవతెలంగాణ-జోగిపేట
ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించే క్యాన్సర్ అవగాహన వారోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. అదివారం రాత్రి జోగిపేట లయన్స్ భవన్‌లో పట్టణ క్లబ్ అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్‌పై అవగాహన, క్యాన్సర్ నివారణ, క్యాన్సర్ స్ర్కీనింగ్, క్యాన్సర్ అవగాహన కోసం ర్యాలీలు, వ్యాధిపై అవగాహన కరపత్రాల పంపిణీ, క్యాన్సర్ సమస్య ఎదుర్కొంటున్న వారిని గుర్తించి సేవా కార్యక్రమాలు లాంటివి విస్తృతంగా చేపట్టాలన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గతనెలలో వారం రోజుల పాటు వేలాది మంది విద్యార్థులకు దంత వైద్య శిబిరాలు నిర్వహించినట్టు గుర్తు చేశారు.

లయన్స్‌క్లబ్ ట్రస్టు ఏర్పాటుకు తీర్మాణం...
జోగిపేట లయన్స్ క్లబ్ ఏర్పడి యాభై ఏండ్లు కావస్తున్నదని..ఈ నేపథ్యంలో క్లబ్‌భవనాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా సీనియర్ సభ్యులతో ట్రస్టును ఏర్పాటు చేసుకోవాలని డాక్టర్ రవీందర్‌గౌడ్ సూచించారు. ప్రతీ ఒక్క సభ్యుడు రూ.10వేలు చెల్లించి ట్రస్ట్‌లో సభ్యుడిగా చేరాలన్నారు. భవిష్యత్తులో ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. లయన్స్‌క్లబ్ సభ్యుడైన ఎం.జగన్మోహన్‌రెడ్డిని జోగిపేట ఏఎంసీ చైర్మెన్‌గా ప్రభుత్వం నియమించినందున క్లబ్ తరపున ఘనంగా సన్మానిం చారు. భవిష్యత్తులో కూడా క్లబ్ ద్వారా ప్రజాసేవ కోసం అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు డాక్టర్ కే.అనంతరెడ్డి, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఆకుల రాంబాబు, జోన్ చైర్మన్ తోట రామకృష్ణ,క్లబ్ కోశాధికారి జి.సంతోష్ కుమార్, సభ్యులు ఎస్.నారాయణరెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, య శ్వంత్‌రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, దయానంద్, జాన్‌పాల్, పి.సంతోష్ కుమార్, మల్లేశం, విష్ణువర్ధన్‌రెడ్డి, హరినారా యణవర్మ, విఠల్‌రావు తాండ్లే, తదితరులు పాల్గొన్నారు.

పగిలిన భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు



నవతెలంగాణ-మునిపల్లి
కంకోల్ నేషనల్ హైవే పక్కన వారం రోజుల క్రితం పగిలిన మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు అధికారులు సోమవారం మరమ్మతులు చేపట్టారు. 'వృథాగా మిషన్ భగీరథ నీరు' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు ప్రారంభించారు. ఈ పనులు త్వరగా ముగించి నేటిలోగా గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తామన్నారు.

బీసీ రిజర్వేషన్‌లు ఏబిసిడిఇ లుగా వర్గీకరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి
స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఏ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చేయాలని కోరుతూ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెంబర్ 18 ద్వారా చేపట్టే సమగ్ర కుల గణనలో బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో (పంచాయతీ, మున్సిపాలిటీలలో) బీసీ రిజర్వసన్‌లు ఎ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చేయాలన్నారు. ఈ విధంగా చేస్తే 130కి పైగా ఉన్న బీసీ కులాల్లో నిరధారణకు గురైన దాదాపు 120కి పైగా కులాలకు స్థానిక సంస్థలో ప్రాతినిథ్యం వహించే అవకాశం ఉంటుందన్నారు. విద్యా ఉద్యోగలాకు ఇచ్చిన తరహాలోనే రాజకీయల్లో బీసీలకు ఎ బి సి డి ఇ ఉప వర్గీకరణ చేసి ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమిదిపురం మహేష్ కుమార్, సాయి కుమార్, వడ్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా వట్‌పల్లి ప్రజావాణి



నవతెలంగాణ-వట్‌పల్లి
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి నామమాత్రంగా కొనసాగుతున్నది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజావాణి సమావేశం.. అధికారుల నిర్లక్ష్యం వల్ల ముగించే సమయానికి ప్రారంభిస్తున్నారని పలువురు ఆరోపించారు. విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ, రవాణ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఐకేపీ వ్యవసాయ మార్కెట్ కమిటీ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజావాణికి దూరంగానే ఉంటున్నారు. భూములకు సంబంధించిన దరఖాస్తులు కలెక్టరేట్‌లోనే పెండింగ్ పడుతున్నాయని తహసీల్దార్ శ్రీనివాస్ చెబుతున్నారు. దాంతో మండల స్థాయి ప్రజావాణికి వచ్చినప్పటికీ భూ సంబంధిత సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. మంచి ర్యాల తాండాకు చెందిన రాములు నాయక్.. తన పేరులో అక్షర దోషం ఉండడంతో మార్పు కోసం రెండు నెలలుగా మీ సేవలో దరఖాస్తు చేసి తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అప్రూవల్ కావట్లేదు. దాంతో బ్యాంకులో రుణమాఫీ జరిగినప్పటికీ మళ్లీ క్రాఫ్‌లోని దొరకడం లేదని బాధితుడు వాపోతున్నాడు. దేవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పై హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నారని.. వారిని తిరిగి పోస్టింగ్ స్థానాలకు పంపించాలని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు నర్సింలు ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ మిషన్ భగీరథ పోలీస్ శాఖ అధికారులు మాత్రమే పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరులకు భెల్ సీఐఎస్ఎఫ్ నివాళ్ళు



నవతెలంగాణ-రామచంద్రాపురం
పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భేల్ సీఐఎస్ఎఫ్ సోమవారం నివాలి అర్పించింది. దేశ సరిహద్దుల్లో దేశ ప్రజల కోసం రాత్రి పగలు నిరంతర సేవలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ బిహెచ్ఇఎల్ సిఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ సిర్బి, సిబ్బంది కలిసి నివాళ్లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గౌరవ సూచికంగా కవాతు నిర్వహించారు.

మునిపల్లి పోలీసులకు సన్మానం

నవతెలంగాణ-మునిపల్లి
అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మండలంలోని బుదేరా పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజేష్ నాయక్, హెడ్ కానిస్టేబుల్స్ సుందర్‌రావు, కానిస్టేబుల్ అనీఫ్, మల్లేశం, పాండును పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి గంధం మల్లికార్జున్ తల్లి గంధం సరస్వతి జ్ఞాపకార్థం సరస్వతి మెమోరియల్ ట్రస్టు తరపున పోలీసు అమరులను గుర్తుచేస్తూ ఈ సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్, మునిపల్లి మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, మల్లికార్జున్ సంఘం సభ్యులు వెంకటేశం, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
3
మంగళవారం | 22 అక్టోబర్ 2024 | www.navatelangana.com

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించారు.మండలంలోని బచ్చు రాజు పల్లి, రజక్ పల్లి, కల్వకుంట, కె.వెంకటాపూర్, గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తము 473 వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలంటే ధర్నాలు రాస్తారోకోలు జరిగేవని ప్రస్తుతం వరి పంట చేతికి రావడంతోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. చివరి గింజ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏ గ్రేడ్ రకం వడ్లకు రూ.2320లు, బి గ్రేడ్ రకంకు రూ.2300లుకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సన్న రకం వడ్లకు కింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, ఏపిఎం రాములు, సిసి లక్ష్మి, కవిత, పల్లె రామచంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సీఈవో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న వడ్లు



నవతెలంగాణ-నిజాంపేట

తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వము కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నామంటున్నారు. మండలంలో అకాల వర్షంతో ఎండబెట్టిన వడ్లు తడిసి ముద్ద అవుతున్నాయి. ఇప్పుడిప్పుడే వరి పంటలు కోతకు రావడంతో రైతులు వడ్లను తీసుకొచ్చి రోడ్లపై ఆరబెడుతుండగా అకాల వర్షాలు రావడంతో వడ్లు వర్షానికి కొట్టుకుపోతూ వర్షంలో తడుస్తూ ముద్దవుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చేసరికి వర్షాలు రావడం చాలా బాధా కలిగిస్తుందంటూ మండల కేంద్రానికి చెందిన బక్కొల్ల మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నాటు వేసినప్పటి నుండి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నామని అకస్మాత్తుగా వర్షాలు పడడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోయారు . వడ్లు అమ్ముడు పోయేవరకు రైతుకు కంటికి మీద కునుకు ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

నాగ్సాన్‌పల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



నవతెలంగాణ-పాపన్నపేట

నాగ్సన్‌పల్లి పాఠశాలను పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మెటివ్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు.. అలాగే నూతనంగా నియమితులైన స్కావెంజర్‌లతో మాట్లాడి వారి విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రామకిషన్, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, శ్రీనివాస్ నర్సింలు తదితరులు ఉన్నారు.

పాత పెన్షన్ హామీని అమలు చేయాలి



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టీజీ సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగ నరసింహులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఉద్యోగులకు రావలసిన ఐదు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు ఇప్పటికే ఐదు డీఏలు రావాల్సి ఉందన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ సమావేశంలో వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

నేటి తరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే

- ఆర్ఎస్ఎల్ కంపెనీ డైరెక్టర్ రాజ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ కంప్యూటర్ సైన్స్ విభాగం, హైదరాబాద్ ఆర్ఎస్ఎల్ టెక్నాలజీస్‌ల ఆధ్వర్యంలో ఒక రోజు కార్యశాల నిర్వహించామని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ పైతాన్ ప్రోగ్రాం మీద నిర్వహించడం జరిగిందన్నారు. రిసోర్స్ పర్సన్‌గా రాజ్ కుమార్, కో- ఫౌండర్ అండ్ డైరెక్టర్, ఆర్ఎస్ఎల్ టెక్నాలజీ, ఏఐ టెక్నాలజీ గురించి అలాగే పైతాన్ ప్రోగ్రామ్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యు ఏసి కోఆర్డినేటర్, కంప్యూటర్ విభాగ అధిపతి డాక్టర్ ఎన్ తిరుమల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి శరత్ రెడ్డి, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ సి చంద్రశేఖర్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ హెచ్ వామనమూర్తి, తెలుగు ఉపన్యాసకులు వేణుగోపాల్ శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ అతిథి అధ్యాపక పోస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ సబ్జెక్టులో అతిధి అధ్యాపక పోస్టు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. హిందీ పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55% మార్కులు కలిగియుండాలన్నారు. పీహెచ్డీ, నెట్, సెట్ అర్హతలు, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23 బుధవారం నేరుగా డెమోకి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

చిలిపిచేడ్ మండల నూతన ఉపాధ్యాయులకు పిఆర్టియు సన్మానం

నవతెలంగాణ-చిలిపిచేడ్

డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సోమవారం నాడు పిఆర్టియు చిలిపిచేడ్ మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ చండూర్ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విఠల్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువులే దేవుళ్ళని అన్నారు. విద్యార్థులకు నూతన ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఉన్నత విద్యను అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం హరి సింగ్ , చిలిపిచేడ్ కాంప్లెక్స్ హెచ్ఎం వేదశ్రీ, జడ్పీహెచ్ఎస్ చిట్కుల్ హెచ్ఎం నాగరాజ్, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు సునీల్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన భోయిని రమేష్ (37)ఆదివారం రాత్రి కల్వకుంట గ్రామ శివారులో రోడ్డు పక్కన చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే నార్లపూర్ గ్రామానికి చెందిన భోయిని రమేష్ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తుండగా, వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు సరిపోక గత కొద్దిరోజుల నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ బాధపడుతుండేవాడు. 20వ తేదిన రాత్రి 10 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రమేశ్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య బోయిని భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



నవతెలంగాణ-పాపన్నపేట

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను మావోయిస్టులు పేల్చివేయడం చాలా బాధాకరమన్నారు. విధులు నిర్వహిస్తూ వివిధ ఘటనల్లో అమరులైన పోలీసులను ఎప్పటికీ మరువబోమన్నారు.పోలీసులు పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కానిస్టేబుళ్లు బస్వరాజు, ప్రవీణ్, నర్సింలు, కృష్ణ, వెంకటేశ్, చింటూబాయి, తదితరులున్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వానకాలం సంబంధించిన రైతుబంధు డబ్బులు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు ఆయనతో పాటు మాజీ ఎంపీపీ రాజు ఆయా గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు మహిపాల్ రెడ్డి, ఎల్లం కిషోర్ గౌడ్, పోల నవీన్ సలావుద్దీన్ అమర్ సింగ్, నాయి కటి రాజు, ప్రతాప్ గౌడ్ నరహరి, రమేష్ గౌడ్, రవి, యదా గౌడ్ పలువురు బీఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సన్మానం

నవతెలంగాణ-చిలిపిచేడ్ : డీఎస్సీ 2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సోమవారం పిఆర్టియు చిలిపిచేడ్ మండల శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ చండూర్ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విఠల్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువులే దేవుళ్ళని అన్నారు. విద్యార్థులకు నూతన ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఉన్నత విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం హరి సింగ్ , చిలిపిచేడ్ కాంప్లెక్స్ హెచ్ఎం వేదశ్రీ, జడ్పీహెచ్ఎస్ చిట్కుల్ హెచ్ఎం నాగరాజ్, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు సునీల్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు నమోదులు సవ్యంగా జరగాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

పొరపాట్లుకు తావులేకుండా ప్రజల సమగ్ర ఆరోగ్య సమాచారం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశం హాలులో కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశా కార్యకర్తల దిన చర్యల రికార్డు పుష్కాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్తకు ఈ రికార్డ్ అందిస్తామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నమోదులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా వ్యక్తుల సమగ్ర సమాచారం నమోదు చేయాలన్నారు. ఈ పుస్తకంలో ఆశా కార్యకర్తలకు ప్రతిరోజు చేసే పనులను సులభతరం చేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన సేవల అందించడానికి రికార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ నవీన్ కుమార్ ఏవో, తూప్రాన్ డిప్యూటీ డీఎంహెచ్వో జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

- 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభం
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్

జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం 497 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు-89, దొడ్డు ధాన్యం 408 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిందని చెప్పారు. 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం కూడా జరిగింది. ఈ సారి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించటానికి జిల్లాలో మిల్లులు తక్కువగా ఉన్నందున, గత సీజన్లలో తీసుకున్న ధాన్యం సరైన సమయంలో బియ్యం అప్పగింత పూర్తి చేయలేక పోయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు జరపటం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా శుభ్రపరిచిన, నాణ్యతా ప్రమాణాల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఒకవేళ తిప్పి పంపే అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు చేస్తే అట్టి ధాన్యం లారీల రవాణా చార్జీలను కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ నుండి రికవరీ చేయటమే కాకుండా అట్టి సిబ్బందిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కాంటా వేస్తామని ధాన్యం శుభ్రపరచాలని రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మున్సిపల్‌లో సాధారణ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-తూప్రాన్

ఇబ్రహీం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో వర్షపు నీరు, చెత్త చెదారముతో నిండిపోయిన డ్రైనేజీలను శుభ్రపరచుటకు చేయు జట్టింగ్ మిషన్ 2000 లీటర్ల కెపాసిటీ బొలెరో వెహికల్ హెచ్ఎసిపి నిధుల ద్వారా కొనుగోలు చేయుట గురించి కౌన్సిల్ సమావేశంలో తీర్మానించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ వాహనాలు ప్రస్తుతం 10 మాత్రమే ఉన్నందున, ప్రస్తుతానికి మున్సిపల్‌లో రాబోయే రోజులలో వాహనాలు సరిపోనందున ముందస్తు చర్యల నిమిత్తం మరొక 2 కొత్త తడి, పొడి చెత్త సేకరణ టాటా ఏసీ వాహనాలు హెచ్ఎసిపి నిధుల ద్వారా కొనుగోలు చేయుటకు తీర్మానించడం జరిగిందని తెలిపారు. వివిధ వార్డులలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయుట గురించి, 5వ వార్డ్ లో ఆర్డీవో ఆఫీసు రోడ్డులో 55 మీటర్ల డ్యామేజ్ అయిన డ్రైనేజీతీసేసి కొత్తగా డ్రైనేజి తో పాటు స్లాబ్ నిర్మాణం చేయాలని నిర్ణయించామని తెలిపారు. 10,7,9వ వార్డులలో జెండాను (పెడస్టల్ అక్టోగోనల్ ఫ్లాగ్ లిఫ్టింగ్ మోటర్) పొడవు 16 మీటర్లకు పెంచుతూ ఏర్పాటు చేయడం గురించి 9,10 వార్డుల శివారులో డంపింగ్ యార్డ్ వద్ద వర్మి కంపోస్ట్, సిగ్రిగేషన్ షెడ్ ల నిర్మాణం గురించి,7వ వార్డు అల్లాపూర్ లో జంక్షన్ డెవలప్మెంట్ చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయుట గురించి కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్,కౌన్సిలర్లు,మున్సిపల్ ఏఈ సాయిరాం రెడ్డి,ఎలక్ట్రికల్ ఏఈ,తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు, సన్నాలకు బోనస్ ఇవ్వాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దొడ్డు, సన్న వడ్లకు మొక్కజొన్నకు బోనస్ తప్పకుండా ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో పిఎసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులకు అవసరమైన అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు మాట మార్చి వరి గింజ ఎంత పొడవు ఎంత వెడల్పు ఉంది అనే కొలతలు తీసి బోనస్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. బియ్యపు గింజలను కొలిచే పద్ధతి ఏ రాష్ట్రంలో లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, మాసాయిపేట బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్‌లు జ్ఞాన జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యల నివారణకు ఉచిత నేత్ర వైద్య శిబిరం



నవతెలంగాణ-మనోహరాబాద్

వృద్దులలో సాధారణ కంటి సమస్యలను పరిష్కరించేందుకు ఉక్కు ఉత్పత్తి పరిశ్రమ ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండరీస్ లిమిటెడ్ పరిశ్రమ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యల నివారణకు నిబద్ధతతో పనిచేస్తుందని ఆ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనురాగ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా గ్రామస్తులకు, ప్రాథమికంగా వృద్ధులకు అవసరమైన వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా అనురాగ్ అగర్వాల్ మాట్లాడుతూ గ్రామాల్లోని వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో తమ నిబద్ధతను ప్రతిబింధిస్తుందన్నారు. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాచూరి నరసింహం మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల తమ నిబద్ధతను మరింత పటిష్టం చేస్తూ అవసరమైన సేవలను అందించడానికి ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్‌తో భాగస్వామ్యం కావడం గర్వకారణ మన్నారు. డాక్టర్ రితిక మాట్లాడుతూ వృద్ధులకు అవస రమైన వైద్య సంరక్షణను అందించడానికి తమకు సహా యపడిందన్నారు.

పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చడం సరి కాదు


- విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-తూప్రాన్

రైతులు తమ తమ పంట పొలాలను అడవి పందుల, పశువుల నుంచి కాపాడుకోవడానికి రైతులు విద్యుత్ తీగలను అమర్చుకోవడం సరికాదని మండల ఏఈ వెంక టేశ్వరరావు తెలిపారు. పంట పొలాలను రక్షించుకోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగా విద్యుత్ తీగలను అమర్చడం వల్ల రైతులు, పశువుల ప్రాణ నష్టం జరగడానికి కారణం అవుతున్నాయన్నారు. ఇలా చేయడం వల్ల వెల్దుర్తి మండలం లో ఒక రైతు మృతి చెందిన సంఘటన విదితమే అని తెలిపారు. ఎవరైనా రైతులు కరెంటు తీగలను పొలం చుట్టూ తగిలించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. రైతులు సొంత నిర్ణయాల మేరకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ చేయరాదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లో ఏదైనా సమస్యలు తలెత్తితే సంబంధిత లైన్ మెన్, ఏఈ వెంకటేశ్వరరావు లను సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది



నవతెలంగాణ-మనోహరాబాద్

కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలను చేసుకోని ఆర్థికంగా ఇబ్బందులు పడే నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పర్కిబండ గ్రామపంచాయతీ తుపాకులపల్లి గ్రామానికి చెందిన గాంతి.ఆంజనేయులుకు మంజూరైనా సీఎం సహాయ నిధి చెక్కును మహేష్ గుప్త అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రులలో వైద్య సేవలను పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం పొందాలని సూచించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు మంచ.శ్రీరామ్ బొల్లబోయిన.నర్సింలు, యేషం.భగవాన్, బి.శ్రీరామ్, గండి.కుమార్, శీలం.వినోద్ బౌరంపేట. శ్రీకాంత్, పిట్ల.నవీన్ చెంది.అనిల్, పాల్గొన్నారు.

గ్రామస్థాయి పర్యటనతో ట్రైనీ ఐఏఎస్‌లకు ఉపయోగం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

గ్రామస్థాయి పర్యటన ట్రైనీ ఐఏఎస్‌లకు ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో పర్యటకు ట్రైనీ ఐఏఎస్‌ల బృందంతో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు మొదటి ఐదు రోజులు గ్రామస్థాయి పర్యటన చివరి మూడు రోజులు అర్బన్ ఏరియాలలో 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు పర్యటిస్తారన్నారు మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కుచ్చారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలో అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలో డి ధర్మారం గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అవగాహన పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషకరమన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శంకర్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ట్రైనింగ్ కొరకు వచ్చిన 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్



నవతెలంగాణ-కౌడిపల్లి

ఏకపక్షంగా వేసిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేసి గ్రామసభల ద్వారా చర్చించి ఇందిరమ్మ కమిటీలను వేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి సోమవారం జూనియర్ అసిస్టెంట్ సైలానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు చెంచాగిరి చేస్తున్న సంబంధిత అధికారులు గ్రామాల్లో ఎలాంటి గ్రామసభలు నిర్వహించడం లేదన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేయకుండా కమిటీలు వేస్తే గ్రామాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అసలైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందడంలో అవకతవకలు కచ్చితంగా జరుగుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామ సభలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, ఎల్లం కిషోర్ గౌడ్ నాయి కోటి రాజు, మైపాల్ రెడ్డి, అమర్ సింగ్ రాథోడ్, పోల నవీన్, గొల్ల రవి యాదవ్, అనిల్, రైతులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం (ఆర్ట్స్ క్యాంపస్) ఆధ్వర్యంలో అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొనుటకు ఈ నెల 22వ తేదీ మంగళవారం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె హుస్సేన్, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె రాజా గౌడ్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు టి దేవదాస్ సంయుక్తంగా ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలోని పట్టభద్రులు రాబోయే ఎన్నికల్లో పాల్గొని తమ ఓటుహక్కు వినియోగించుకోవడానికి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. మెదక్ పరిసర ప్రాంతాల పట్టభద్రులు, కళాశాల పూర్వ విద్యార్థులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకో వాలన్నారు. ఈ కార్యమంలో కళాశాల చరిత్ర ఉపన్యాసకులు గణపతి, అర్థశాస్త్ర ఉపన్యాసకులు, మల్లేశం, ప్రభుత్వ పాలనా విభాగం, సురేందర్ రావు, వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఒకే ఒక్క దరఖాస్తు



నవతెలంగాణ-నార్సింగి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక్క దరఖాస్తు వచ్చిందని తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ ఆనంద్, విద్యుత్ ఏఈ సీ.హెచ్ స్వామి, ఏఈ పీఆర్ మధు, ఇరిగేషన్ ఏఈ స్వప్నలు పాల్గొన్నారు. నార్సింగి పట్టణ కేంద్రంలోని ఎస్సి కాలనిలో పారిశుధ్యం సమస్య వల్ల అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కాలని వాసుల నుంచి ఫిర్యాదు అందిందని వివరించారు. సమస్యను స్థానిక ఎంపిడిఓ కార్యాలయానికి బదిలీ చేయడం జరిగిందని, సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అధికారులతో పాటు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ సుజాత ను విద్యార్థులకు రుచికరమైన, పౌష్టిక మైన భోజనం ఇవ్వాలని, ప్రభుత్వం తరపున విద్యార్థులకు లభించే అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

రాయిలాపూర్ గ్రామంలో ఐఏఎస్ శిక్షణ అధికారులకు ఘన స్వాగతం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని రాయిలాపూర్ గ్రామాన్ని సందర్శించిన ట్రైని ఐఏఎస్ అధికారులకు గ్రామస్తులు, అధికారులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పనితీరు పట్ల అవగాహన కల్పించుకోవడానికి నేటి నుంచి నాలుగు రోజులపాటు రాయలపూర్ గ్రామంలో పర్యటించనున్నారు. రాయలపూర్ గ్రామానికి గ్రామంలో విచ్చేసిన శిక్షణ బృందంలో బీహార్ రాష్ట్రానికి చెందిన మొహిబుల్లా అన్సారి, ఇండియన్ పోలీస్ సర్వీస్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హితేష్ కండల్ వాలే, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్, హర్యానా రాష్ట్రానికి చెందిన యోగేష్ కుమార్ ఇండియన్ సర్వీస్ స్టాటిస్టికల్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సౌవిక్ ఏజీయల్ ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆశిష్ కుమార్ ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్ సర్వీస్‌లకు చెందిన అధికారులు రాయలపూర్ గ్రామానికి విచ్చేశారు శిక్షణ ఐఏఎస్ అధికారులను మండల ప్రత్యేక అధికారి సాయిబాబా ఎంపీడీవో శ్రీనివాసులు శాలువాలను నొప్పి ఘనంగా సత్కరించి గ్రామ అభివృద్ధి విషయాల పైన వారికి అవగాహన చేసే క్రమంలో గ్రామ పెద్దలను రాజకీయ నాయకులు తో పరిచయాలు చేశారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎంపీవో కరీముల్లా, ఎంఈఓ బాలరాజ్ ఏపీవో సంగమేశ్వర్ ఏపీఎం పుణ్యదాస్ పంచాయతీ సెక్రెటరీ సలీం గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శ న్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడారు మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని తెలిపారు. ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణ కేంద్రంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించినారు. గతంలో విధినిర్వహణలో అమరవీరులైన వారికి గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు సమాజానికి రక్షకులుగా, విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ప్రజలకు సేవలు అందిస్తారన్నారు. ప్రజల కొరకే ప్రజల సంక్షేమం కోరుతూ పోలీసులు విధులు నిర్వహిస్తారన్నారు. అనంతరం ఎస్ఐ శివానంద మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు అమరులైన, వారు చేసిన సేవలు ఎప్పుడూ గుర్తుండిపోతాయన్నారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం




నవతెలంగాణ-సిద్దిపేట

ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో పట్టణంలోని మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన వరి, మొక్కజొన్న ధాన్యం వేల క్వింటాళ్లు తడిసి ముద్దయి పోయింది. ధాన్యం వద్ద కాపలాగా ఉన్నప్పటికీ, టార్పాలిన్ కవర్లు కప్పినప్పటికీ భారీ వర్షం మూలంగా వరి ధాన్యం, మొక్కజొన్న ధాన్యం తడిసిపోయి పెద్ద ఎత్తున తమకు నష్టం జరిగిందని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట మార్కెట్ యార్డుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వరి, మొక్కజొన్న ధాన్యం మార్కెట్ యార్డుకు వచ్చింది. ఉదయం పూట ఎండ ఉండటంతో రైతులు తమ తెచ్చిన ధాన్యంలో తేమ శాతం తగ్గించాలని ఆరబోసారు. కానీ ఒక్కసారిగా వచ్చిన వర్షంతో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని ఒక్క దగ్గరికి కుప్పల చేయలేకపోవడంతో, ధాన్యం తడిసిపోయి, వర్షపు నీటికి కొట్టుకుని పోయింది. వర్షం ఆగిపోయిన తర్వాత కొట్టుకొని పోయిన ధాన్యాన్ని చీపుర్లతో ఒక్క దగ్గరికి చేర్చుకోవడానికి రైతుల పడ్డ కష్టాలు వర్ణనాతీతం. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కొరకు వినతి



నవతెలంగాణ-నంగునూరు

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీజేపీ, భారతీయ కిసాన్ సంఘ్ మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ జీ.సరితకు వినతి పత్రాన్ని అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షులు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి జీడిపల్లి రజినీకర్ రెడ్డిలు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక మనోవేదనకు గురువుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పదించి మండలంలోని వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, పరకాల తిరుపతి రెడ్డి, కోల సతీశ్ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, చౌడుచెర్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

పన్ను వసూలుకు నేరుగా అధికారులతో కలిసి ఫీల్డ్ మీదకు వెళ్లి రూ.3.31 లక్షల ఇంటి పన్నును ఇంటి యజమానులతో చెల్లింపు చేయించారు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించటం వలన అపరాధ రుసుము బారిన పడకుండా ఉండవచన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీకాంత్, బిల్ కలెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- దళారులను నమ్మొద్దని రైతులకు సూచన
- దుబ్బాక ఏపీఎం నర్మేట కృష్ణ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని దుబ్బాక ఏపీఎం నర్మేట కృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలో పెద్దగుండవెల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ పరికి రవి, మాజీ సర్పంచ్ సద్ది రాజి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చిన్ని సంజీవ్ రెడ్డి, సీసీ అక్బరుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి, ఎఈవో సంధ్య తో కలిసి ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ రకం వడ్లకు రూ. 2300 తో పాటు సన్నరకం వడ్లకు రూ.500 బోనస్‌ను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కార్యక్రమంలో వివోఏ చిన్ని సుజాత, వివోఓబీలు సాధన, రేణుక, లక్ష్మి, రైతులు నక్కల దామోదర్ రెడ్డి, రాం రెడ్డి, దుర్గా రెడ్డి, తదితరులు ఉన్నారు

సంఘం రిజిస్ట్రేషన్ కోసం ప్రజావాణిలో ఫిర్యాదు



నవతెలంగాణ-నంగునూరు

మండలం జేపీ తాండా గ్రామ మహిళా సమైఖ్య సంఘం రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ చేయాలని సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో మహిళల తరుపున ఫిర్యాదు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ తెలిపారు. జేపీ తాండా గ్రామ పంచాయతీ ఏర్పడి ఆరేండ్ల నుంచి నేటి వరకు గ్రామ మహిళా సమైఖ్య సంఘం ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నామన్నారు. నేటి వరకు ఇట్టి సంఘాన్ని రిజిస్టర్ చేయలేదని, ఆన్ లైన్‌లో కూడా చూపడం లేదన్నారు. దీంతో ప్రభుత్వం ద్వారా అందవలసిన పథకాలు అందండం లేదన్నారు. లావాదేవీలు నిర్వహించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో పీడీకీ కూడా వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

చేపపిల్లల సంఖ్య సగానికి తగ్గించడం అసమంజసం

- ముదిరాజ్ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ ఏడాది చెరువులు, కుంటల్లో వేయడానికి గత ఏడాది ఇచ్చిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిబంధన విధించి, ఆ ప్రకారంగానే చేప పిల్లలను సరఫరా చేయడం సమంజసం కాదని ముదిరాజ్ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పడిగె ప్రశాంత్‌లు అన్నారు. సోమవారం సిద్దిపేటలో వారు మాట్లాడుతూ చేపల ద్వారా ఉపాధి పొందే ముదిరాజ్ సామాజికవర్గానికి నష్టం కలుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి పునరాలోచన చేయాలని కోరారు. గత ఏడాది చెరువులకు సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఈ ఏడాది సరఫరా చేస్తున్నారనే విషయం చాల వేదన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది కూడా చేప పిల్లలను సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుద్ఘాతంతో మేకలు మృత్యువాత

- మేకల కాపరికి త్రుటిలో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-మద్దూరు

గాలి వానతో విద్యుత్ వైర్లు తెగిపడి ప్రమాదవశాత్తు 5 మేకలు మృత్యువాత పడిన సంఘటన మండలంలోని వల్లంపట్ల, గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నారదాసు రమేష్, రోజు మాదిరిగానే తనకున్న మేకలను మేత మేపేందుకు అడవిలోకి తీసుకువెళ్లగా గాలి వర్షం రావడంతో ఒక్కసారిగా విద్యుత్ వైర్లు మేకలపై తెగిపడడంతో ఐదు మేకలు ప్రమాదవశాత్తు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో తృటిలో మేకల కాపరికి పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. విద్యుద్ఘాతంతో మేకలను కోల్పోయిన మేకల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

డ్యూయి దారి పీడిత ఉపాధ్యాయ వర్గాల పోరాటానికి రహదారి


- ప్రొ.జాన్ డ్యూయి 165వ జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రొఫెసర్ జాన్ డ్యూయి విద్య ద్వారా నూతన ప్రపంచానికి వేసిన మార్గం మన పీడిత ఉపాధ్యాయ వర్గాల పోరాటానికి రహదారని డీటీయూ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కేసుగాని దేవయ్య అన్నారు. జాన్ డ్యూయి 165వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో అగ్రవర్ణ ఆధిపత్యాన్ని ప్రతిఘటిద్దామని, విద్యను ప్రజాస్వామ్య బద్ధం చేద్దామని, అశోక ధర్మ చక్ర విలువలను పునర్జీవింపచేద్దామని అన్నారు. టీచరే సమాజ నిర్మాత అని, కొద్దిమంది చేతిలో ఉన్న సంప్రదాయ విద్యను శాస్త్రీయ బద్ధం చేసి, సమాజ మార్పు కోసం విద్యను ఆయుధంగా మార్చి, విద్యే ప్రజాస్వామ్యానికి పునాది అని చెప్పి, నూతన విలువలను నిర్మించిన ప్రొ. జాన్ డ్యూయి మనందరికీ మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్, చంద్రకాంత్, భాస్కర్, మల్లికార్జున్, రవీందర్ పాల్గొన్నారు.


నిరాశ్రయుల ఆశ్రమంలో కుట్టు మిషన్ అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో నిరాశ్రయుల ఆశ్రమంలో కుట్టు మిషన్ ఇవ్వడం జరిగిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీ గంప కృష్ణమూర్తి, ఆర్‌సి మంకాల శ్రీనివాస్, జోన్ చైర్మెన్ చింత రాజేంద్రప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, కోశాధికారి ఇల్లెందుల నాగేందర్, హరి కిరణ్, శివ, సంతోష్ పాల్గొన్నారు.

కొత్తగూడెం మహాసభలకు తరలిన ఐద్వా డెలిగేట్స్



నవతెలంగాణ-దుబ్బాక

ఈ నెల 21 నుంచి 23 వరకు కొత్తగూడెంలో జరగబోయే "అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభ" లకు దుబ్బాక, అక్బర్ పేట-భూంపల్లి మండలాలకు చెందిన ఐద్వా ప్రతినిధులు సోమవారంబయలుదేరారు. ఈ సందర్భంగా ఐద్వా సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ భవిష్యత్తు పోరాటాలు, మహిళా హక్కుల సాధన, సమానత్వం కోసం ఈ మహాసభ తీర్మానం చేస్తుందని తెలిపారు. ఐద్వా డెలిగేట్స్ సుజాత, కవిత, భాగ్యమ్మ, సుగుణ, శిరీష ఉన్నారు.

పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

- ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పోలీసుల త్యాగాలు వెలకట్ట లేనివని, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ గురించి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) వేడుకలు సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన కలెక్టర్, సీపీ. డా అనురాధ, అడిషనల్ డీసీపీలు ఎస్ మల్లారెడ్డి, రామ్ చందర్రావు, సుభాష్ చంద్రబోస్, పోలీసు అధికారులు అమరుల పోలీసు కుటుంబ సభ్యులతో కలిసి పోలీసు అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. రిజర్వ్ ఇన్ స్పెక్టర్ పూర్ణచందర్ ఆర్ఎస్ఐలు సాయిప్రసాద్ బాలకృష్ణ ఆధ్వర్యంలో స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు వెలకట్ట లేనివని, ఈ ఏడాది దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో 214 మంది వీర మరణం పొందినట్లు తెలిపారు. సీపీ. డా. అనురాధ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరుల మన అందరికీ స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసు స్టేషన్‌ల్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం, వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు వివిధ కార్యక్రమాలు ఈ నెల 31 వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన సీఐ యాదగిరి, ఎస్ఐలు జాన్ విల్సన్, రాజ గోపాల చారి, పోలీసులు అధికారులు చంద్రయ్య, రాంమూర్తి, ప్రకాష్ సింగ్ లకు శ్రద్ధాంజలి ఘటించారు. అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి 2024 ఏడాదిలో విధినిర్వహణలో మరణించి అమరులైన 214 మంది అధికారుల సిబ్బంది పేర్లు, చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్, పోలీసు కమిషనర్ పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రామ చంద్ర రావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ఎస్బీ సీసీఎస్ ఏసీపీ అంజయ్య, ఎస్బీ ఇన్ స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, ఇన్ స్పెక్టర్లు ఉపేందర్, విద్యాసాగర్, శ్రీను, మహేందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్లు రమేష్, జానకిరామ్ రెడ్డి, కంట్రోల్ రూమ్ ఇన్ స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఏట యాదమ్మ, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా..నడిచేదేలా..!

- బురదమయమైన ఎస్సీ కాలనీ మట్టి రోడ్డు
- అధికారులు వివక్ష చూపుతున్నారని మండిపాటు




నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే మట్టి రోడ్డు బురదమయమై అధ్వానంగా మారింది. దీంతో కాలనీ వాసులు రోడ్డు ఇలా ఉంటే మేము నడిచేదేలంటూ అధికారుల వ్యవహరిస్తున్న తీరుపై కాలనీ వాసులు మండిపడుతున్నారు. చివరికి అధికారులు కూడా ఎస్సీ కాలనీపై వివక్ష చూపుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీ వెళ్లే మట్టి రోడ్డుకిరువైపుల ఎలాంటి ప్రభుత్వ అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ల వల్ల తేలికపాటి వర్షం కురిసిన పలుమార్లు బురదమయమవుతుందని ప్రత్యేకాధికారి, పంచాయతీ అధికారి బురదమయమైన ఎస్సీ కాలనీ రోడ్డు చూసిచూడనట్టు వ్యవహరించడం ముమ్మాటికి వివక్ష చూడమేనని బురదమయమైన మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి అక్రమంగా రియల్ వ్యాపారం నిర్వహిస్తున్న వెంచర్ల నిర్వహకులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పంచాయతీ కార్యలయాన్ని ముట్టడించి అందోళన చేపడుతామని కాలనీ వాసులు హెచ్చరించారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మద్దూరు సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పూర్వం నుంచి చేర్యాల తాలూకాగా నియోజకవర్గంగా ఉండి వైభవంగా పరిపాలన జరిగిందన్నారు. చేర్యాల ప్రాంతం గతంలో ఉన్న ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా డిలిమిటేషన్లో భాగంగా జన గామలో కలిసి చేర్యాల అస్తిత్వాన్ని కోల్పోయిందని అన్నారు. కొన్నేళ్ల కాలంగా చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడాలని కోరుతూ సీపీఐ(ఎం) అనునిత్యం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. కొంతమంది రెవెన్యూ డివిజన్ పేరు మీద తమ ఉనికి కోసం వారి లబ్దికోసం అధికార పార్టీ నాయకులు జేఏసీ అని చెప్పి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని నీరు గార్చే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. డివిజన్ ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పక్షాలను అన్ని వర్గాలను కలుపుకొని డివిజన్ కోసం నీతి నిజాయితీగా పోరాటం చేస్తున్నది సీపీఐ(ఎం) మాత్రమే అని తెలిపారు. ఎన్నికల ముందు డివిజన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వెంటనే చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను రాజకీయ వర్గాలను మేధావులను ఐక్యం చేసి డివిజన్ ఏర్పాటు అయ్యేదాకా పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో ఆ పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, అల్ల రమేష్, పిట్టల నరేష్, ఇట్టమైన మల్లేశం, ఇట్టమైన పరమేష్, ఇట్టమైన రాజు, అల్ల సతీష్, ఇట్టమైన శంకర్, ఇట్టమైన శంకర్ పాల్గొన్నారు.

ఉపాధి కోల్పోతున్న హమాలీ కార్మికులు

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

హైదరాబాదు నుంచి తీసుకొస్తున్న సరుకులు వంటిమామిడి వ్యవసాయ రైతు మార్కెట్లో కాకుండా గత నెల రోజులుగా రోడ్డు పైన అమ్మడం వల్ల హమాలీ కార్మికులకు ఉపాధి కోల్పోతున్నారని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సోమవారం కార్మికులతో ఆయన కలిసి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో సుమారు 200 మంది పైగా హమాలీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఉదయం నుంచి రాజీవ్ రహదారికి ఇరువైపులా సుమారు కిలోమీటర్ పొడుగు రైతులు ఆటోలో తీసుకొస్తున్న కూరగాయలకు కొనుగోలుదారులు వాహనాలను అడ్డుకొని కొనుగోలు చేయడం వల్ల మార్కెట్లోకి సరుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే సరుకులు మార్కెట్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డుపై కొనుగోలు చేయడంతో రైతులకు కూడా వాస్తవిక ధర అందడం లేదని కొద్ది మంది గుంపులుగా వచ్చి ఆటలో తీసుకొచ్చిన సరుకులను కొద్దిమంది గుంజుకొని వెళ్లడం, మరికొన్ని సందర్భాల్లో ధరలు తెలవక రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు. రోడ్డుపై కొనుగోలు అమ్మకాల వల్ల రాజీవ్ రహదారి పై వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని, ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్లో ప్రభుత్వం కమిషన్ నష్టపోవడంతో పాటు రైతులకు కల్పించిన సదుపాయాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రోడ్డుపైన జరిగే అమ్మకాలను నియంత్రించి హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లేశ్ హమాలీ కార్మికులు కృష్ణ, షరీఫ్, కనకయ్య, నరసింహులు, లక్ష్మణ్, రవి, వెంకటేష్, సతీష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అన్నారు. సోమవారం జాలపెల్లి గ్రామశాఖ 6వ మహాసభ నర్మెట్ట కాశీ రాములు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ సందర్భంగా పార్టీ జెండాను గోపాల స్వామి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు అకౌంట్లో వేస్తానని చెప్పి, స్వామినాథం కమిషన్ సిఫారసుల అమలు చేస్తానని వాగ్దానం చేసి, ఎన్నికల తర్వాత వాటి ఊసేత కుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడుపుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయలేదని, రైతుబంధు ఇప్పటివరకు వారి ఖాతాలో వేయలేదని, మహిళలకు ఆర్భాటంగా ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద రూ.2500 అమలు కాలేదని, రూ.500 గ్యాస్ పథకం కూడా ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని రైతులకు అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని లేనిచో రైతులను ఏకం చేసి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జాలపల్లి గ్రామంలో నెలకొన్న వీధిలైట సమస్య, డ్రైనేజ్, దోమల నివారణ చర్యలు చేపట్టాలని వీటితోపాటు గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేయాలని మహాసభ తీర్మానం చేసింది. ఈ మహాసభలో నర్మెట్ట కాశీ రాములు ను శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొప్పరీ రవికుమార్, మండల నాయకులు పొత్తిరెడ్డి రాజు, పార్టీ సభ్యులు బుచ్చయ్య, కనకయ్య, వెంకటయ్య, నర్సిరెడ్డి, నర్సింలు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది

- రైతులకు ఇబ్బందులకు కల్గకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంతో పాటు, నారాయణరావుపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయా శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, లైటింగ్ ఏర్పాటుతోపాటు, బారుదాని తదితర సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పొలాల వద్ద వడ్లను ఆరబెట్టుకుని తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ఎంపీడీవో శ్రీరాములు, ఏపీఎంలు విజయ నిర్మల, చంద్రం, ఏవో పరశురాం రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ నాయకులు గరిపల్లి రాములు, అంజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకట్, ఏఈఓ ప్రీతం, స్పెషల్ అధికారి మల్లేశం, సెక్రెటరీ గౌష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను నట్టేట ముంచిన హరీశ్‌రావు

- హరీశ్ రావు దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో మల్లన్న, కొండపోచమ్మ జలాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులను మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు నట్టెడ ముంచినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. సోమవారం మల్లన్న సాగర్ కాలనీలో నిర్వాసితులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో హరీశ్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులను గ్రామాల నుంచి గజ్వేల్‌కు తీసుకురావడానికి రవాణా ఖర్చులు ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చిందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నిర్వాసితులకు మాయమాటలు చెప్పి పరిహారం సరిగా ఇవ్వలేదని వారు మండిపడ్డారు. మల్లన్న సాగర్ నిర్వాసితులు ఉన్న చోట వచ్చి ప్రెస్ మీట్ ఉంటే హరీశ్‌రావుకు ఇక్కడ పరిస్థితిని నిర్వాసితులు చూపించే వారిని అన్నారు. ప్రజలను బురటి కొట్టించడంలో హరీశ్‌రావుకు తెలిసినంత ఇతరులకు తెలవదని ఆయన చెప్పారు. ఉపాధి అవకాశాలు చూపకుండా చేతులెత్తేశారని ఆయన విమర్శించారు. కనీసం మనిషి కాలం చేస్తే స్మశాన వాటిక స్థలం లేదని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, అజ్జర్, ప్రమోద్, లక్ష్మణ్, మల్లేశం, అరుణ్, నరసింహారెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్, కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్వామి, రమేష్, ఆకుల శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించుకుంటున్న వారికి ఉచిత విద్యుత్ పథకాన్ని అందించాలని, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, విద్యుత్ శాఖ, పురపాలక సంఘ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 200 యూనిట్‌ల మేర ఉచిత విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన గృహ జ్యోతి పథకం అర్హులు ఎవరైతే ఉన్నారో అద్దె గృహాల్లో ఉంటూ వేరే గృహాలకు అద్దెకు వెళ్లిన గృహ జ్యోతి అర్హులు, తమ ఆధార్ కార్డు, అద్దెకు మారిన ఇంటి కరెంట్ బిల్ తీసుకువచ్చినట్లు అయితే మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో అట్టి కరెంట్ బిల్ యొక్క యూఎస్‌సీ నంబర్ ద్వారా మార్పులు చేయబడతాయని తెలిపారు. గృహ జ్యోతి పథకం అర్హులందరికీ లబ్ధి చేకూర్చేలా మున్సిపల్ విద్యుత్ శాఖ అధికారులమంతా సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. నూతన గృహ జ్యోతి పథకం కొరకు ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తులు ప్రభుత్వం ఆన్లైన్ ఆప్షన్ ఇవ్వగానే నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, మున్సిపల్ వార్డు ఆఫీసర్‌లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- తడిసిన పత్తిని కొనుగోలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయాలని సీపీ ఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు శివలింగ కృష్ణ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు పత్తిని కొనుగోలు చేయడంవల్ల రైతు నష్టపోతున్నారని వారు ఆవేదన చెందారు. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసే రైతుకు లాభం ఉంటుందన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి తడిసి ముద్దవుతుందని మరికొన్ని చోట్ల నల్లబడుతుందని అలాంటి పత్తిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వరి ధాన్యం చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు కురుస్తున్నాయని దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని వారు చెప్పారు. ప్రభుత్వం గమనించి రైతులు ఆదుకోవలసిన అవసరం ఉందని వారు కోరారు. సన్న వడ్లకు ప్రకటించిన రూ.500 బోనస్ అన్ని పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కూడా ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తుంది అన్నారు. తూకంలో వ్యాపారులు మోసం చేసి రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గజ్వేల్ పట్టణ నాయకులు రాజేశం, నరసింహారెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఎమ్మెల్యే

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజక వర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఎమ్మెల్యే హరీశ్‌రావు, కేవలం రాజకీయాల ప్రయోజనం కోసమే, పేరు ప్రఖ్యాతలకోసం రాష్ట్రంలో తిరుగుతూ, ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ హరీశ్‌రావు స్వంత నియోజక వర్గంలో అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, కేవలం తన అనుచరులతో ప్రభుత్వం పై బురదచల్లిస్తూ కాలం ఎల్లదీస్తున్నాడని విమర్శించారు. సిద్దిపేట నుంచి ఇల్లంతకుంట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వం నాలుగేండ్ల క్రితం రూ.148 కోట్లు కేటాయించినట్లు ప్రకటించి శిలాఫలకం వేసి, తూతూ మంత్రంగా పనులు ప్రారంభించరన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డును తవ్వి గుంతల మాయం చేసి, నామమాత్రపు పనులు చేస్తూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నాలుగేండ్లు గడుస్తున్న రోడ్డు పనులు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక ఏమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు రాజకీయ లబ్ధి కోసం తన అనుచరులతో ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేపిస్తూ..డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు ఓట్లు వేయలేదని ప్రజలపై కక్ష గట్టిన హరీశ్‌రావు నియోజకవర్గంలో అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే హరీశ్‌రావు సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్డుపనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల నియోజక వర్గంలో హరీశ్‌రావు ఎక్కడ తిరుగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దుల కుమార్, ఉడుత జయంత్, ప్రశాంత్ నరేష్, మహేందర్, శేషు, వేణు తదితరులు పాల్గొన్నారు. .

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అర్జిదారుల నుంచి 50 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో కార్యలయాకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు. అర్జిదారుల నుంచి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలి. అర్జిదారులకు ప్రజావాణి కార్యక్రమం పైన నమ్మకం పెరిగిందని క్రమక్రమంగా అర్జిదారుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు ఎంతో ఉత్సాహం తో పనిచేయ్యాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, పింఛన్లు , ఇతరత్రా మొత్తం కలిపి 50 దరఖాస్తులు అందాయని తెలిపారు.

పోలీస్ అమరవీరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్నాం

- చేర్యాల సీఐ ఎల్.శ్రీను



నవతెలంగాణ-చేర్యాల

పోలీస్ అమరవీరుల త్యాగఫలం ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని చేర్యాల సీఐ ఎల్.శ్రీను తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా సోమవారం ఆయన, ఎస్ఐ నీరేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది వారి ప్రాణాలు పణంగా పెట్టి శాంతి భద్రతలు, సంఘవిద్రోవశక్తుల నుంచి దేశాన్ని కాపాడడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉన్నప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, అభివృద్ధి కూడా ఉంటుందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ, వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నివాళులర్పించారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ప్రజలు అండగా నిలవాలని తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 2022లో గ్రామపంచాయతీ తీర్మానం చేసి 45 మందికి అర్హులని కేటాయించారు. ఇందులో ఎడమ సురేష్, ఆవుల కాడి పరశురాం, గ్రామపంచాయతీ తీర్మానంలో వీరు పేర్లు ఉండగా ఇప్పటివరకు వీరికి ఇల్లు ముగ్గు పోయలేదు పలుమార్లు అధికారులను అడగగా రేపు మాపు అని మాట దాటవేశారు. దీంతో విసుకు చెందిన బాధితులు సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో మాకు కేటాయించిన ఇల్లు నిర్మించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. కలెక్టర్ స్పందించి వెంటనే సంబంధిత ఈఈతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేసిన కలెక్టర్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



- రైతుబంధు పై మాట మార్చిన ప్రభుత్వం
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెర వేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు .రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని మండిపడ్డారు. యాసంగి పెట్టుబడి సాగుకు రైతుబంధు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు కోసం రైతులు వేయి కండ్లతో ఎదురు చూస్తురన్నారని తెలిపారు. రెతులు, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నరన్నారు. ఎకరాకు రూ.5వేల నుంచి రూ.7500 పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్నట్లు మండిపడ్డారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. రైతులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాధించదని స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.

పిడుగు పడి మహిళ మృతి


(ఫైల్)

నవతెలంగాణ-తొగుట

పిడుగు పాటుతో మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం తొగుట తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన బోధసు లక్ష్మి (50) వర్షం, ఉరుములు, మెరుపులతో పాటు పిడుగు పడి మృతి చెందింది. కుల వృత్తిలో భాగంగా వడ్డెర పని బండ రాళ్ళు కొడుతుండగా ఆకస్మాతుగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది.

పిడుగు పడి పాడి ఆవు మృత్యువాత



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పిడుగు పడి పాడి ఆవు మృత్యువాత చెందిన సంఘటన హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బైరి లక్ష్మి తన వ్యవసాయ బావి వద్ద అవును మేత కోసం కట్టేసింది. ఉరుములతో కూడిన. పిడుగు పడటంతో రూ.70 వేల విలువచేసే ఆవు మృత్యువాత చెందింది. దీంతో రైతు లక్ష్మి నిత్యం పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.

రెయిలింగుకు డీకొట్టిన ద్విచక్ర వాహనం

నవతెలంగాణ-బెజ్జంకి

రాజీవ్ రహదారిపై రోడ్డు రెయిలింగుకు ద్విచక్ర వాహనం డీకొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలవ్వగా చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని పట్టణానికి చెందిన బోనగిరి మనోజ్(25), కొత్తగూడెంకు చెందిన జోన్ అన్విత్ ఇద్దరు కలిసి కరీంనగర్ పట్టణంలో అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై ఇరువురు కరీంనగర్ నుంచి బెజ్జంకి వైపు వస్తుండగా తోటపల్లి గ్రామ శివారులో రోడ్డు రెయిలీంగుకు ద్విచక్ర వాహనం డీకొట్టింది. ఇద్దరు యువకులకు గాయాలవ్వగా స్థానికులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మనోజ్ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వృద్ధుడిని వెనుక నుంచి ట్రాక్టర్ ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జంగటి బాలకృష్ణయ్య (65)వృద్ధుడు భార్య లక్ష్మితో కలిసి వ్యవసాయం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పొలం వద్ద ఉన్న ఇంటి నుంచి బల్వంతాపూర్ గ్రామం వైపు టీఎస్ 36ఈ1632 నంబర్ గల (టీవీఎస్ ఎక్సల్) మోటార్ సైకిల్‌పై వెళ్ళాడు. అదే సమయంలో దుబ్బాక నుంచి బల్వంతాపూర్ కి వడ్ల లోడుతో (ఏపీ 23 ఏఎల్ 5125 గల నంబర్ గల) ట్రాక్టర్‌ను సౌడు విద్య సాగర్ అజాగ్రత్త, అతివేగంగా నడిపి వెనుకాల నుంచి ఢీ కొట్టగా నడుము, ఛాతి, కుడి కాలుకి బలమైన గాయాలాయ్యాయి. వెంటనే దుబ్బాక ఏరియాస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. డ్రైవర్ పై తగు చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లద్నూర్, ధర్మారం, మర్మముల, సలాక్ పూర్, గ్రామాల్లో రేబర్తి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మల్లేశం, పుష్ప బుచ్చిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, ఏఈఓలు రాజు, అఖిల్, ధర్మారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్

నవతెలంగాణ-దుబ్బాక

'నెక్ ఫైబ్రో లైపోమా'తో బాధపడుతున్న ఓ వ్యక్తికి దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన ఆపరేషన్ చేసి ఆ కణితిని విజయవంతంగా తొలగించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి జిల్లా పెద్ద మల్లారెడ్డి కి చెందిన సిద్ధిరాములు గత కొంతకాలంగా మెడకు పెద్ద కణితి (నెక్ ఫైబ్రో లైపోమా)తో బాధపడుతూ దుబ్బాక వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో చేరారు. డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలోని డాక్టర్లు రఘు, రాఘవేంద్ర, ఇతర సిబ్బంది సోమవారం గంటన్నరపాటు శ్రమించి మూడున్నర కిలోల కణితిని విజయవం తంగా తొలగించారు. ఈ సందర్భంగా వైద్యులను పలువురు అభినందించారు.

" మానసిక ఆరోగ్యం ఒత్తిడిని జయించడం ఎలా" పై అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్ఫూర్తి లయన్స్ క్లబ్ సిద్దిపేట ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కలెక్టరేట్ లో వివిధ విభాగాల సిబ్బందికి "మానసిక ఆరోగ్యం -ఒత్తిడిని జయించడం ఎలా "అనే అంశంపై అవగాహన కార్యక్రమం ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడి ప్రతి వారి జీవితంలో ఒక భాగం అయిందని, ఒత్తిడి వల్లచేసే పనిలో నాణ్యత లోపించడం, వ్యక్తిగత కుటుంబ, ఆర్థిక పరిస్థితులు ను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఒత్తిడి వల్ల మనలో కోపం, చిరాకు, డిప్రెషన్, తరచూ తలనొప్పులు ,ఒళ్ళు నొప్పులు, అసిడిటీ, బిపి, షుగర్ లాంటి వ్యాధులకు లోనవుతున్నాం. చాలా వరకు జబ్బులు మానసిక ఆరోగ్యం లోపించడం వల్ల శారీరక రుగ్మతలుగా బయటపడుతున్నాయని తెలిపారు. ఒత్తిడి కలగడానికి మన ఆలోచన విధానమే ప్రధాన కారణం. వృత్తిలో సరైన నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా, మనకున్న కోరికలను నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా ఒత్తిడికి దూరం కావచ్చు. అలాగే సమస్యలు ఉన్నప్పుడు షేర్ చెసుకోవడం, మంచి ఆహారం, నిద్ర, యోగ, ప్రాణయామ ద్వారా ఒత్తిడిని జయించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా, స్ఫూర్తి లైన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ మామిడాల సత్యానందం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆకాల వర్షం తో తడిసిన వరి ధాన్యం



- కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు
- నీటిపాలైన ఆరబెట్టిన ధాన్యం



నవతెలంగాణ-నంగునూరు

అకాల వర్షంతో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం కురిసిన వర్షానికి వరి ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కాస్తా వర్షానికి తడిసి, ముద్ద వ్వడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ కల్లాలో ఆరబోసిన వరి ధాన్యం రాసులపై టార్పాలిన్ కవర్లను కప్పే లోపే అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దైంది. కొన్ని చోట్ల వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో కొందరు రైతులు దళారులను ఆశ్రయించి క్వింటాలుకు రూ.1800 నుంచి రూ.1900 చొప్పున తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవడం జరుగుతుందోనని రైతులు తెలిపారు. పంట సాగుకు అధిక పెట్టుబడులు పెట్టడం జరిగిందని, ప్రభుత్వ కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయకపోవడంతో మద్దతు ధర పొందలేక, నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరితగతిన గ్రామ గ్రామాన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించి అందుబాటు లోకి తీసుకురావాలని రైతులు వేడుకుం టున్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షానికి నీటిపాలవడంతో అన్నదాత కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విక్రయించేందుకు తెచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా వర్షం కురవడంతో పలువురు రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షపు నీటిలో తడిసిపో యింది. దీంతో వర్షంలోనే తమ ధాన్యాన్ని కాపాడుకు నేందుకు రైతులు తీవ్రంగా శ్రమించారు. తడిసిన ధాన్యానికి కూడా ప్రభుత్వ మద్దతు ధరను చెల్లించి ఎలాంటి షరతులు లేకుండా తీసుకోవాలని అధికారులు వెంటనే ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శాస్త్రీయ దృక్పథం కొరకు జేవీవీ కృషి అభినందనీయం

- డీఈఓ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు జేవీవీ కృషి అభినందనీయమని డీఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం డీఈఓ కార్యాలయంలో సైన్స్ సంబరాల పోస్టర్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం బాలరాజుతో కలసి డీఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష సాకారంతో గత 30ఏండ్ల నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా సైన్స్ సంబరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, వైజ్ఞానిక స్పృ హాను ,సైన్స్ పట్ల మక్కువను పెంపొందించడం కోసం ప్రతి ఏడాది ఈ సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నారని, వారికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ మహేంద్ర మాట్లాడుతూ సైన్స్ సబరాలు అన్ని ఉన్నత పాఠశాలలో 8వ, 9వ, 10 తరగతి విద్యార్థులకు ఈ ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదట దశ పాఠశాల స్థాయి, రెండవ దశ మండల స్థాయి, మూడవ దశ జిల్లా స్థాయిల్లో ఈ ఏడాది నవంబర్ 7 , 21, 28 లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాలుగవ దశ రాష్ట్రస్థాయి డిసెంబర్ 14 ,15,16 తేదీల్లో నిర్వహించడలో జరుగుతుం దన్నారు. చెకుముకి పత్రిక చాలా బాగుంటుందని అన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యల ప్రధానో పాధ్యాయు లు చెకుముకి సైన్స్ సంబరాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం, జిల్లా గౌరవ అధ్యక్షులు పి నర్సింలు, జిల్లా కార్యదర్శి మహేందర్, సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి, డిఎస్ఓ కల్లె పల్లి శ్రీనివాస్, సిద్దిపేట రూరల్ మండల విద్యాధికారి రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా పాలన కాదు పోలీసు పాలన

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ -దుబ్బాక

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమది ప్రజా పాలన అంటూనే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడే హౌస్ అరెస్ట్ చేస్తూ పోలీసు పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో రేవంత్ పాలన గతంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పాలనను తలపిస్తుందని మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం తన నియోజకవర్గమైన దుబ్బాక పర్యటనకు బయలుదేరుతున్న క్రమంలో హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ బలగాలను పెట్టి నిర్బంధాలు, హౌస్ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని తెలంగాణ అంటేనే ఉద్యమాల పురిటిగడ్డ అని నొక్కి చెప్పారు. రైతులు, నిరుద్యోగుల ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని హెచ్చరించారు.

కాంగ్రెస్ ముసుగులో జేఏసీ అంటే నాయకులను అడ్డుకుంటాం

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ ముసుగులో జేఏసీ అంటే ఎక్కడికక్కడ నాయకులను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉండి రెవిన్యూ డివిజన్ తీసుకురావాల్సిన నాయకులే జేఏసీ అని సమావేశాలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ అధికార పార్టీ కాంగ్రెస్‌లో ఉండి జేఏసీ చైర్మెన్‌గా ఎవరిపైనా పోరాటం చేస్తారని అన్నారు. అధికార పార్టీ అయి ఉండి జేఏసీ చైర్మెన్ ఉండడం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇలాంటి చర్యలు ముమ్మాటికి ప్రజలను మభ్యపెట్టడమే అవుతుందన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట, చేర్యాల పట్టణంతో 53 గ్రామాలతో చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం నిజాయితీగా పోరాటం చేయాలనుకుంటే కాంగ్రెస్‌కి రాజీనామా చేసి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం నిజాయితీగా ప్రజల మద్దతుతో పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేయను అనుకుంటే జేఏసీకి రాజీనామా చేయాలని అలా చేయకుండా రెండు పడవల ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వల్ల చేర్యాల నియోజకవర్గం పోయిందని, ప్రస్తుతం అధికారం పార్టీలో ఉన్నారని, రెవెన్యూ డివిజన్ తీసుకురావడం కూడా సాధ్యం కాదనే జేఏసీ పేరుతో కాలాయపన చేపిస్తున్నారన్నారు. జేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకుడిగా చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం కొట్లాడుతా అనడం ఏ రకమైన ఉద్యమాలు చేస్తారని ఇలాంటి అనైతిక ఆలోచనలను మానుకోవాలని లేని యెడల విద్యార్థిలోకం పెద్ద ఎత్తున అంచలంచలుగా విద్యార్థి పోరాటలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌లో ఉండి జేఏసీ ముసుగు వేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మైసంపల్లి రాహుల్, డివిజన్ నాయకులు కోతి మహేష్, అనిల్, రంజిత్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ సతీష్ కుమార్



- అసత్యపు మాటలు మానుకో..?
- అక్కన్నపేట కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట

ఖబర్దార్ సతీష్ బాబు అసత్యపు మాటలు మానుకోవాలని అక్కన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామవరం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి మంత్రి పదవి రావడమే మన అదృష్టమని, ఈ పదవి పొన్నం ప్రభాకర్ ద్వారానే సాధ్యమైందని అన్నారు. ప్రభాకర్ ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా నిధులు శాంక్షన్ చేయించి అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంత అభివృద్ధి జరిగింది, ఈ పది నెలల్లో ఎంత అభివృద్ధి జరిగిందో అర్థం అవ్వడం లేదా అని ప్రశ్నించారు. అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమని, మీరు ఎంత అభివృద్ధి చేశారో రికార్డులతో మాకు చూపించాలని అన్నారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా అసత్యపు వాగ్దానాలు ఇచ్చి 10ఏళ్ళ ప్రజలను మోసం చేశారని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కేసీఆర్‌కు నమ్మిన భంటు అని పేరు ఉన్న కానీ, హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధిలో వెనుకకు వెళ్లేలా చేశారని అన్నారు. అనంతరం సింగిల్ విండో చైర్మెన్ శివయ్య మాట్లాడుతూ ఇప్పటికే అక్కన్నపేట మండలంలో అన్ని గ్రామాలలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశామని, ఇంకా ఒకటి రెండు రోజుల్లో అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని అన్నారు. ఈ విషయం తెలియకుండా బీఆర్ఎస్ వాళ్ళు అసత్యాలు మాట్లాడుతున్నారని తెలియజేశారు. సన్న వడ్లకు త్వరలోనే రూ.500 బోనస్ కూడా అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్‌లో రైతులు ఎంతో మేలు పొందుతున్నారని తెలియజేశారు. తదనంతరం బుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో పొన్నం ప్రభాకర్ మంత్రి కావడం మన అదృష్టమని, ఆయన వచ్చిన 10 నెలల్లోనే అక్కన్నపేట మండలంలో మెడికల్ కాలేజీకి స్థల సేకరణ చేయడం జరుగుతుందని, అలాగే కోహెడ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. వచ్చిన పది నెలల్లోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ఇలా అవాకులు, చవాకులు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల అభివృద్ధి కోసం సకరించాలని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ఖబర్దార్ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఐలయ్య మాట్లాడుతూ గత పదేళ్లలో గుట్టలకు, రోడ్లకు కూడా రైతు బంధు అందించి ప్రభుత్వ ఖజానా లూటీ చేశారని అన్నారు. గురుకుల పాఠశాలలకు నాలుగేండ్ల నుంచి ఎలాంటి రెంట్ ఫీజు చెల్లించకుండా తాత్సారం చేసింది మీరే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కాదని తెలియజేశారు. ప్రస్తుతం అద్దె పాఠశాలలకు తాళాలు వేస్తే దాన్ని కాంగ్రెస్ పై నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుంది. నాలుగేండ్ల బకాయిలు ఉన్నాయంటే కాంగ్రెస్ తప్ప బీఆర్ఎస్ తప్ప మీరే తెలుసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్టి నాయకుడు తిరుపతి నాయక్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ రూ.లక్ష రుణమాఫీ చేయడానికి, కొన్ని ఏళ్ల టైం తీసుకుందని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఘనత సృష్టించిందని అన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల్లో అన్ని గ్యారెంటీలు అమలు చేస్తామని, ఇందిరమ్మ ఇండ్లను కూడా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రిక్కల కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శేరి కనకయ్య, పాల్గొన్నారు.

ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

- పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించిన హుస్నాబాద్ పోలీసులు
- హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరంలో నక్సలైట్లు ఏర్పాటు చేసిన మందు పాతర పేలి మృతి చెందిన ఎస్ఐ జాన్ విల్సన్, సీఐ యాదగిరిలతో పాటు సిబ్బందికి నివాళి అర్పించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసులను స్మరించుకుంటూ ప్రతీ ఏటా ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి కరాటే పోటీలో విద్యార్థులకు పతకాలు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో సిద్దిపేట విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి, పతకాలను కైవసం చేసుకున్నారని కోచ్ పాషా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో రాష్ట్ర క్రీడా సమాఖ్య, ఎస్ఎఫ్ఏ ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జరిగాయని తెలిపారు. పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొన్నారని, సిద్దిపేట జపాన్ కరాటే షోటో కాన్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణకు చెందిన క్రీడా విద్యార్థులు మీర్జా అబ్దుల్ ఆహాద్ అలీ బేగ్ అండర్ 11 కట్ట విభాగంలో బంగారు పతకం, అండర్ 11 గర్ల్స్ కేటగిరిలో అరిభ హూ నైన్ గోల్డ్ మెడల్, అండర్ 15 గర్ల్స్ విభాగంలో అస్మా తరాణం సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రముఖులు, విద్యావేత్తలు అభినందించారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బందారం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొండపాక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో కొండపాక మండలం బందారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 17 వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి, అండర్ 14 విభాగంలో మూడవ బహుమతి గెలుచుకున్నారు. వీరు జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం పాఠశాలలో అభినందించారు.

పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్, రాజక్కపేట, ఎల్లపూర్ గ్రామాలతో పాటు అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, చౌదర్ పల్లి గ్రామాల్లో ఎమ్మార్వో నల్లా వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ శర్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ చంద్రకళ సోమవారం ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే ఆరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహా రెడ్డి, ఆయా గ్రామాల సెక్రటరీలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివోఏలు, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు ఉపాధి అవకాశం పై శిక్షణ



నవతెలంగాణ-గజ్వేల్

మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21 నుంచి ఈనెల 26 వరకు టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో తృతీయ ఏడాది విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలపై శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియన్ అన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు రోజులపాటు విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్ స్కిల్స్ స్టాఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, టీఎస్ కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమారాణి, టీఎస్ కేసి మెంటర్ సిహెచ్. సందీప్, అధ్యాపకులు అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు ఎంపిక



నవతెలంగాణ-మర్కుక్

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకుని వివిధ రంగాల్లో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు ఉన్నతికి ,సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు (టీఈఏ-2024) శారద ఎడ్యుకేషనల్ సొసైటీ, స్కై లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిర్లా భాస్కర ప్లానిటోరియం ఆడిటోరియం, హైదరాబాద్ నందు జ్ఞాపికలను సోమవారం అందజేశారు. మండలంలోని దామరకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బౌతిక శాస్త్రం ఉపాధ్యాయునికిగా పని చేస్తున్న వై. సి. బ్రహ్మయ్య (భౌతిక శాస్త్రం), పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమయ్య, డా. మైనష్ జిందాల్, డా.జ్యోత్స్నా రావు, డీఎంఆర్ఎల్ సైంటిస్టు తస్నీరు నిరంజన్, పోమ్య నాయక్, సొసైటీల వ్యవస్థాపకులు పట్నం కమలా మనోహర్, నరేంద్ర స్వామి చేతుల మీదుగా శాలువా సన్మాన పత్రంతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తమ పై మరింత బాధ్యత పెంచిందన్నారు.

పెండింగ్ విడతల కరువు భృతిని విడుదల చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల కరువు భృతిని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ కార్య నిర్వాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు రహిత చికిత్స విధి విధానాలను రూపొందించి, వెంటనే అమలు చేయాలనీ, పీఆర్‌సీ నివేదిక సమర్పించాలనీ కోరారు. అదే విధంగా మండల యూనిట్ల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తాననీ, ఎల్ల వేళల అందుబాటులో ఉండి సమస్యల సాధనకు కృషిచేస్తానన్నారు. సంఘం ఉపాధ్యక్షులు యన్ కృష్ణమూర్తి సంఘ నివేదిక చదివి వినిపించారు. యన్ బాలయ్య ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. నివేదికపై అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు చర్చించారు. సూచనలు సలహాలకు సమావేశ అధ్యక్షులు సమాధానము తెలిపారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ ఉద్యోగులు నాగేశ్వరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-కొండపాక

ప్రపంచ అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా కొండపాకలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుక బడిన తరగతుల గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ నారాయణరావు మాట్లాడుతూ అయోడిన్ శారీరక, మానసిక ఎదుగుదలకు ముఖ్యమైన పోషకమని దీని లోపంతో పిలల్లో శక్తి లేకపోవడం బుద్ధిమాంద్యం, చురుకుగా లేకపోవడం, గాయిటర్ ఆడవారిలో గర్భ స్రావం, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం మరుగుజ్జు తనం వంటి నష్టాలు కలిగే అవకాశం వుందని వివరించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి శ్రీధర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాజేందర్, రమణ, డీపీఎంఓ. లక్ష్మణచారి, హెచ్ఈఓ రమణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-వర్గల్:

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని అనంతగిరి పల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలప్రకారం గ్రామానికి చెందిన తిమ్మాయపల్లి మల్లేష్ (58) 19వ తేదీన కుటుంబ సభ్యులతో గజ్వేల్‌కి వెళ్లారు. 21 వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఇంట్లో బీరువాలోని రూ 70వేల నగదు, అర్థతులం బంగారం, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సందర్శించి, సీసీ టీవీ ఫుటేజ్ సేకరించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీని కలిసిన ఎస్సీ మోర్చా నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



మాధవనేని రఘునందన్ రావును ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బబ్బురి కృష్ణ సోమవారం హైదరాబాద్ రాజ్ భవన్‌కు వెళ్లి రఘునందన్ రావును శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ఎంపీ భవనం నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు జెలంధర్, అశోక్, సాయిలు, వెంకట్ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-తూప్రాన్ : రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఎం.జయచంద్రా రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11: 00 నుంచి 2.30 సమయం వరకు దరఖాస్తులను ఆర్‌డీఓ స్వీకరించారు. వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు. వారి సమస్యలను కూలంకషంగా పరిశీలించి, పరిష్కార మార్గాలను సూచించారు.



చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-రాయపోల్



చెరువులో నీట మునిగి గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి గ్రామం సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో ఊట చెరువులో ఓ గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం అయింది. అది గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడు నలుపు రంగు గీతలతో ఎరుపు చొక్కా ధరించాడు. సుమారు 60 ఏండ్లు ఉంటుందని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. మృత దేహాన్ని ఎవరైనా గుర్తిస్తే వివరాల కోసం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

ఆరడుగుల అమరవీరుల స్తూపం అద్భుత చిత్రీకరణ

నవతెలంగాణ-గజ్వేల్



జాతీయ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ సేవలను గుర్తుచేస్తూ సోమవారం గజ్వేల్‌కి చెందిన రామకోటి రామరాజు ఆరడుగుల అమరవీరుల స్తూపం అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించారు. స్తూపాన్ని వినూతన కళకు శ్రీకారం చుట్టి నల్లని నువ్వులను ఉపయోగించి ఆరడుగుల అద్భుత స్థూపాన్ని చిత్రాన్ని రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా, సమాజ శ్రేయసస్సే ఊపిరిగా, ప్రజల కొరకు వీరి ప్రాణాలనే పణంగా పెట్టిన పోలీస్ యోధులన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ చిత్రాన్ని వారికి అంకితమిస్తున్నానన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రతి రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, అక్కన్నపేట ఏఈఓ విజయ్, సీసీ శివ, మహిళా సంఘ వివోఏ ఎడబోయిన స్వరూప, వివో అధ్యక్షురాలు తాడూరి రాధిక, సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎగిరి ఐలయ్య, ధరావత్ తిరుపతి నాయక్, రెక్కల కృష్ణారెడ్డి, షేరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆలయాలకు రక్షణ లేదని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షు లు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆరోపిస్తూ గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం సోమవారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ఆందోళన జరుగుతున్నాయని అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. దేవాలయాలపై దాడులు చేసే వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు

రాజీవ్ రహదారిపై అయ్యప్ప స్వాముల పాదయాత్ర

- డబ్బు చప్పులతో స్వాగతం

నవతెలంగాణ-కొండపాక



రాజీవ్ రహదారిపై సోమవారం స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోష మార్మోగింది. సిద్దిపేట నుంచి శబరిమల వరకు ప్రారంభించిన మహా పాదయాత్ర సోమవారం రెండో రోజు కొండపాక మండలం రాజీవ్ రథ పైన ఉన్న హనుమాన్ టెంపుల్ మీదుగా సాగింది . మెదక్ ఇంజనీరింగ్ కళాశాల ముందు భక్తులు డప్పు చప్పులతో అయ్యప్ప స్వాములకు స్వాగతం పలితాలు పలికారు. అయ్యప్ప స్వాములు పాటలు భజనలు నృత్యాలతో తమ ఆనందం వ్యక్తం చేశారు. హనుమాన్ గుడి వద్ద భిక్ష ఏర్పాటు చేసి స్వాములకు భిక్షను అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట వ్యాపారి ఇల్లందుల చందు అయ్యప్ప స్వాములను సన్మానించి 41 రోజులకు సరిపడా మొక్కజొన్న చిప్స్, బఠానీలను, వంట సామాగ్రిని అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. గురుస్వాములు నాగరాజు, మధుసూదన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కన్నె స్వామి ఆరుట్ల యాదవ రెడ్డిలతోపాటు జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, హుస్నాబాద్ ప్రాంతాలకు చెందిన 120 మంది అయ్యప్ప స్వాములు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో రెండేండ్ల నుంచి మహా పాదయాత్రలో పాల్గొన్నవారు ఈ ఏడాది కొత్తగా చేసిన స్వాములు సైతం పాల్గొంటున్నారు.

ఉపకులపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డా॥ డి. రాజిరెడ్డి



నవతెలంగాణ-ములుగు : కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానా విశ్వవిద్యాలయంకు డా॥ డి. రాజి రెడ్డి ఉపకులపతిగా నియమితులై సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఉప కులపతి డా,, నీరజ ప్రభాకర్ అధికారులు విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ కలిసి నూతన ఉపకులపతి గా బాధ్యతలు స్వీకరించిన డా॥ డి. రాజి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధు మిత్రులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

జిల్లాలో ఓటర్ జాబితా సవరణకు స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లాల్లో ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో అన్నారు. సోమవారం హైదరా బాద్ నుంచి ఆయన గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్-నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా, 7 వేల పట్టభద్రుల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని, వరంగల్- ఖమ్మం అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 ఏండ్లు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్స్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్వీప్ నోడల్ అధికారి జయదేవ్ ఆర్యా పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరి కృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరి కృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడికందుల, లింగంపేట, రాంపూర్ గ్రామాల్లో వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. సొసైటీ ఆధ్వర్యంలో మండలంలో ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తమ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులందరూ తమ పంట పొలాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం సన్నా రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించడం జరిగిందన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీల సౌకర్యం, మిలర్లతో ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుండి సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జయమ్మ, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, నాయకులు పులి యాదయ్య, చింతా బైరా రెడ్డి, ఏఈఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి శ్యామల, కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర్, హుస్సేన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ప్రొడక్షన్స్ గూర్చి రైతులకు అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

భారత ప్రభుత్వం ఆర్థిక మాత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగ శాఖ ఆదేశాల మేరకు సోమవారం గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో నిర్వహిం చారు. బ్యాంక్ ప్రొడక్షన్స్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం బి.హరిబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రూ.20 చెల్లించి ఏడాదికి రెండు లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమ యోజన రూ. 426 చెల్లించి ఏడాది రూ.2 లక్షల జీవిత బీమా పొందవచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి జ్యోతి భీమా యోజనకు 18 నుంచి 50 ఏండ్ల వారు అర్హులని తెలిపారు. కేవలం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా కలిగిన వారు కేవలం రూ. 404 చెల్లించి రూ.30 లక్షల ప్రమాద బీమా చేసుకోవచ్చని తెలిపారు. ఫిషింగ్ కాల్స్ ద్వారా సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్ పై అవగాహన కల్పించారు. బ్యాంక్ నుంచి ఎలాంటి ఓటీపీలు, సీవీవీ నెంబర్లు అడగడం జరగదన్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ నిఖిల్ రెడ్డి, ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులను వెంటనే రైతు ఖాతాలో వేయాలి



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

రైతు భరోసా డబ్బులను వెంటనే రైతు ఖాతాలో వేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి మాసాయిపేట్, వెల్దుర్తి, మండలాల్లో ప్రధాన రహదారులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారో చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వంపై త్వరలోనే ప్రజలు తిరుగుబడతారన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధపు 6 గ్యారంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ ధర్నాలో ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు తాజా మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

హరీశ్‌రావు దిష్టిబొమ్మ దగ్ధం హేయమైన చర్య

- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న హరీశ్‌రావు పోరాటాన్ని జీర్ణించుకోలేక దిష్టిబొమ్మ దగ్ధం చేయడం హేయమైన చర్య అని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఏవిధమైన సౌకర్యాలు కల్పించినమో సవివరంగా వివరించిన హరీశ్‌రావు మీద విమర్శలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. నిర్వాసితుల పట్ల గౌరవంతో వ్యవహరించిన ఎల్లప్పుడు మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూనే ఉంటారని అన్నారు. నిన్నటి విలేఖరుల సమావేశంలో కూడా 90శాతం సమస్యలు తీర్చామని ఇంకా మిగిలి ఉన్న సమస్యల్ని ఈ ప్రభుత్వం పరిష్కరించేందుకు చొరవ చూపాలని అడిగారన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణం సందర్భంగా టెంట్లు వేసి ఉపన్యాసాలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మల్లన్న సాగర్ సమస్యల పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీ తరహాలోనే మూసీ బాధితులకు పరిహారం డిమాండ్ చేయడం కాంగ్రెస్కు మింగుడు పడలేదన్నారు. నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని వారి త్యాగం ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చుబడిందని అన్నారు. ఇటు మల్లన్నసాగర్‌తో పాటు కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్వాసి తులకు రావాల్సిన మిగిలిన అన్ని ప్యాకేజీలు, ఇంటి స్థలాల సమస్యలపై ఎల్లప్పుడు బీఆర్ఎస్ అండగా ఉండి వారి పక్షాన పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ కాల్చి తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ప్రాణం ఉన్నంత వరకు ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

ప్రజలను మోసం చేయడనికే బీఆర్ఎస్ అబద్ధాలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పదేళ్ల అధికారంలో ఉండి పనిచేయని బీఆర్ఎస్ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులపై అబద్ధాలు ఆడుతున్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు అన్నారు. సోమవారం హుస్నాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర పాలనలో హుస్నాబాద్ అభివృద్ధి కుంటుపడిందని, బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాలలో హుస్నాబాద్ వెనుకకు నెట్టివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల్లారా...మీ ప్రభుత్వంలో కేసీఆర్ రైతులకు ఎరువులు పంపిణి చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఏమైందన్నారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించిన ప్రారంభించలేదనే ఆరోపణలు సరికాదన్నారు. హుస్నాబాద్ పక్కన ఉన్న మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ పూర్తి చేసినట్లు గౌరవెల్లి ప్రాజెక్టును సతీష్ కుమార్ ఎందుకు చేయలేదన్నారు.కేసీఆర్ ఇంటికొచ్చిన పనిచేయని అసమర్థుడు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ప్రాజెక్టు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.437 కోట్లు తీసుకొచ్చారన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని నెంబర్ వన్ చేయడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిత్తారి పద్మ, బూరు కృష్ణస్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగం మరువలేనిది



- జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ కన్వీనర్ నీల చంద్రం

నవతెలంగాణ-రాయపోల్

శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని సిద్దిపేట జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీలా చంద్రం, ఏఎస్ఐ దేవయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ -చైనా సరిహద్దు ప్రాంతంలో 1959 అక్టోబర్ 21న జరిగిన యుద్ధంలో పోరాడి ప్రాణాలను త్యాగం చేసిన వీర జవానుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల కాపాడటంలో నిరంతరం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం చేయకుండా సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తూ పోలీస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించామన్నారు. కుటుంబ సభ్యుల కంటే ప్రజలతోనే ఎక్కువ సంబంధాలు కలిగి ఉండి రక్షకభటులుగా ప్రజలను రక్షిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, మండల మాజీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నీరజ, లింగం, వెంకటేష్, బీజేపీ నాయకులు శ్యామ్ రావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చౌకబారు మాటలు మానుకోండి

- కాంగ్రెస్ నాయకులు కందూరి ఐలయ్య



నవతెలంగాణ-కొండపాక

బీఆర్ఎస్ నాయకులు చౌకబారు మాటలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు కందూరి ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన కుకునూరుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై ధర్నా చేసి నిరసన తెలపడం హాస్యాస్పదమన్నారు. పోడు భూములకు, రాళ్ల భూములకు, దొరల పెత్తందారుల భూస్వాములకు వేల ఎకరాలకు రైతుబంధు వేసి నిజమైన పేద రైతులకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ దొరల, పెత్తందారుల భూస్వా ములకు రైతుబంధు ఇవ్వకుండా నిజమైన పేద రైతులకు గుర్తించ డంలో కొద్దిగా నిర్లక్ష్యం జరిగిందని, కానీ నిజమైన పేద రైతులకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 7500 కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.

మున్సిపల్ వార్డులలో చైర్ పర్సన్ పర్యటన


మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

కమిషనర్ ఖాజా మొయినుద్దీన్



నవతెలంగాణ - తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 13,16 వ వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సోమవారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16వ వార్డు ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీ పై వేసిన పైకప్పును నాణ్యతను పరిశీలించి వాటర్ క్యూరింగ్ చేయవలసిందిగా కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం 13వ వార్డు లో ఉన్న రామస్వామి ఇంటి ముందు డ్రైనేజ్ పూర్తిస్థాయిలో పేరుకుపోవడంతో సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.హౌస్ల కుంట వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించుటకు అనువైన స్థలాన్ని ఇరిగేషన్ డిఈ,ఏఈ ల ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్,కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, కొడిప్యాక నారాయణగుప్తా,కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ నాయకులు బుక్క విజయ్,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు,వర్క్ ఇన్స్పెక్టర్ వేదాంత్,వార్డు ఆఫీసర్లు మన్నె భాస్కర్ ,జవాన్లు ఇర్ఫాన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట : చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద హరితా హెూటల్ సమీపంలో సుమారు తెలుపు రంగు చొక్కా, దోతీ ధరించి ఉన్న 65-70 మధ్య వయసు గల గుర్తు తెలియని వ్యక్తి నిరసించి లేవలేని స్థితిలో పడి ఉన్నాడు. దీంతో అటుగా వెళ్లిన స్థానికులు ఆదివారం గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం అతన్ని 108లో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. నాగ్సాన్పల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఫోన్.నం. 8712657920ను సంప్రదించాలని సూచించారు.